# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

3rd ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 19 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 261 / పేజీలు : 8 / వెల : రూ.5/-




ఏపీలో స్కూల్స్‌కు గుడ్ న్యూస్..



## ఇకపై సుప్రీంకోర్టులో అన్ని కేసుల విచారణ

లైవ్ స్ట్రీమింగ్‌లో..

సుప్రీంకోర్టులో జరిగే అన్ని విచారణలు ప్రజలు వీక్షించేలా త్వరలో ఒక యాప్ రానుంది. దానిని తాజాగా ప్రయోగాత్మకంగా పరీక్షించారు.

**ఢిల్లీ:** సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన vs సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీం కోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన

2

## స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం

- 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు
- ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు
- నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి
- ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్‌మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్

## ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే... చర్యలు తీసుకుంటాం

ప్రజాకోర్టులో ఎన్డీయే ప్రభుత్వం గెలిచింది

- పరువు నష్టం కేసులో కూడా గెలుస్తామనే నమ్మకం ఉంది
- 2014 నుంచి 2019 వరకు ఎలాంటి విషపు రాతలు రాశారో..
- ఇప్పుడూ అలాగే బ్లూ మీడియా విషపు రాతలు రాస్తోంది..
- తనపై చేసిన ఒక్క ఆరోపణను కూడా వైకాపా నిరూపించలేకపోయింది
- ప్రజలు మా కుటుంబాన్ని దీవించి ఆరుసార్లు అవకాశమిచ్చారు
- ప్రజలు ఇచ్చిన అవకాశాలను వారికి సేవ చేసేందుకే వినియోగించాం
- బ్లూ మీడియాలో ఎలాంటి మార్పు రాలేదు..
- ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం
- పరువుకు భంగం కలిగించేలా అసత్య కథనాలు ప్రచురించారని
- సాక్షి మీడియాపై నారాలోకేశ్ రూ.75 కోట్లకు పరువు నష్టం దావా
- లోకేశ్ వేసిన పరువు నష్టం కేసులో తదుపరి విచారణ
- నవంబరు 15కు వాయిదా : మంత్రి నారా లోకేశ్

**విశాఖపట్నం:** ప్రజాకోర్టులో ఎన్డీయే ప్రభుత్వం గెలిచిందని, పరువు నష్టం కేసులో కూడా గెలుస్తామనే నమ్మకం ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శుక్రవారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు ఎలాంటి విషపు రాతలు రాశారో.. ఇప్పుడూ అలాగే బ్లూ మీడియా విషపు రాతలు రాస్తోందని మండిపడ్డారు. తనపై చేసిన ఒక్క ఆరోపణను కూడా వైకాపా నిరూపించలేకపోయిందన్నారు. "ప్రజలు మా కుటుంబాన్ని దీవించి



ఆరుసార్లు అవకాశమిచ్చారు. ప్రజలు ఇచ్చిన అవకాశాలను వారికి సేవ చేసేందుకే వినియోగించాం. బ్లూ మీడియాలో ఎలాంటి మార్పు రాలేదు.. ఇంకా తప్పుడు వార్తలు వేస్తున్నారు. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. పరువుకు భంగం కలిగించేలా అసత్య కథనాలు ప్రచురించారని సాక్షి మీడియాపై నారాలోకేశ్ రూ.75 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు విచారణ నిమిత్తం శుక్రవారం ఆయన విశాఖ కోర్టుకు హాజరయ్యారు. లోకేశ్ వేసిన పరువు నష్టం కేసులో తదుపరి విచారణ నవంబరు 15కు వాయిదా పడింది.

## మరోసారి రష్యా పర్యటనకు ప్రధాని మోదీ

భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన ఖరారైంది

- ఈనెల 22 నుంచి 24 వరకు 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరగనుంది
- ఈసదస్సుకు హాజరవ్వాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా మోదీని ఆహ్వానించారు
- ఈనెల 22 నుంచి 23 వరకు మోదీ రష్యాలో పర్యటించనున్నారు
- ఈసందర్భంగా బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో మోదీ ద్వైపాక్షిక చర్చలు నిర్వహిస్తారని వెల్లడి

భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన ఖరారైంది. మాస్కో అధ్యక్షతన వచ్చే వారంలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో మోదీ పాల్గొనున్నారు. ఈమేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. రష్యాలోని కజన్ వేదికగా ఈనెల 22 నుంచి 24 వరకు 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈసదస్సుకు హాజరవ్వాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా మోదీని ఆహ్వానించారు. అందులో భాగంగానే ఈనెల 22 నుంచి 23 వరకు మోదీ రష్యాలో పర్యటించనున్నారని విదేశాంగ శాఖ తెలిపింది. ఈసందర్భంగా బ్రిక్స్ సభ్య దేశాల



అధినేతలతో మోదీ ద్వైపాక్షిక చర్చలు నిర్వహిస్తారని వెల్లడించింది.

### హసీనా హయాంలో.. ధిక్కరిస్తే చీకటి జైలుకే?

హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని హౌస్ ఆఫ్ మిర్రర్‌గా పిలిచే ఆ చీకటి జైళ్లలో బంధించారనే ఆరోపణలు ఉన్నాయి.

..2లో..



## తెలంగాణలో 9 యూనివర్సిటీలకు వీసీల నియామకం

- ఏడాది ఫిబ్రవరిలోనే ప్రభుత్వం వీసీల నియామకానికి దరఖాస్తులు స్వీకరించింది
- దరఖాస్తులను పరిశీలించిన సెర్చ్ కమిటీ.. ఒక జాబితాను ఇటీవల గవర్నర్‌కు పంపింది
- ప్రభుత్వం పంపిన జాబితాకు ఆమోదం తెలిపిన గవర్నర్..

**హైదరాబాద్:** రాష్ట్రంలో పలు వర్సిటీలకు వీసీలను నియమిస్తూ తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ప్రభుత్వం వీసీల నియామకానికి దరఖాస్తులు స్వీకరించింది. దాదాపు 1380కిపై దరఖాస్తులు రావడంతో అర్హుల ఎంపిక బాధ్యతను విద్యాశాఖ సెర్చ్ కమిటీలకు అప్పగించింది. దరఖాస్తులను పరిశీలించిన సెర్చ్ కమిటీ.. ఒక జాబితాను ఇటీవల గవర్నర్‌కు పంపింది. ప్రభుత్వం పంపిన జాబితాకు ఆమోదం తెలిపిన గవర్నర్.. తొమ్మి వర్సిటీలకు వీసీలను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.


పాలమూరు యూనివర్సిటీ- జి.ఎన్.శ్రీనివాస్
కాకతీయ యూనివర్సిటీ- ప్రతాప్‌రెడ్డి
ఓయూ - ఎం. కుమార్
శాతవాహన వర్సిటీ: ఉమేశ్ కుమార్
తెలుగు వర్సిటీ - నిత్యానందరావు
మహాత్మాగాంధీ వర్సిటీ- అల్తాఫ్ హుస్సేన్
తెలంగాణ యూనివర్సిటీ - యాదగిరిరావు
జయశంకర్ వర్సిటీ - జానయ్య
శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ హార్టికల్చర్ వర్సిటీ- రాజిరెడ్డి

## ప్రజలు మనల్ని విశ్వసించారు.. అందరిపై బాధ్యత ఉంది

గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాపా సర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శించారు.

- అండగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యం కల్పించాం..
- "దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా
- భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించాలి
- కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం
- రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి
- మిత్రపక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి
- ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం
- రాజకీయ పార్టీ.. కుటుంబం లాంటిదే...
- న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం..ప్రజలు మనల్ని విశ్వసించారు
- రాష్ట్రంలో ఏ అరాచకం చూసినా దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది
- కేంద్రంలో అనుకూల ప్రభుత్వం వచ్చింది కనుక నిలదొక్కుకుంటున్నాం
- 16,437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం..
- వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం భూ ఆక్రమణలపైనే ఉన్నాయి
- అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం
- ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు
- వరదలు వస్తే ఎలా పనిచేశామో చూశాం..యుద్ధప్రాతిపదికన పనులు చేశాం
- అందరినీ ఆదుకున్నాం...ప్రధాని మోదీ నుంచి నేర్చుకోవాలి..
- తెదేపా అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

2లో



**అమరావతి:** గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాపా సర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తనను జైల్లో పెడితే పవన్‌కల్యాణ్ వచ్చి పరామర్శించి..తెదేపాతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోదీ నుంచి అందరూ నేర్చుకోవాలని.. పట్టుదల, కృషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాపా చేయని తప్పులు లేవని.. అందుకే ప్రజలు చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమికి 93 శాతం స్ట్రయిక్‌రేట్ ఇచ్చారన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

**అండగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యం కల్పించాం...** "దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా. భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించాలి. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్రపక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి. ఎన్నికల సీట్ల కేటాయింపులో తెదేపాకు అండగా ఉన్నవర్గాలకు ప్రాధాన్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. 'ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం.

**రాజకీయ పార్టీ.. కుటుంబం లాంటిదే...** గెలిచాం మన పని అయిపోయిందని అనుకుంటే చాలా సమస్యలు వస్తాయి. ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థితుల వల్ల పార్టీని నమ్ముకున్న కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయాం. న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం. ప్రజలు మనల్ని విశ్వసించారు.. దాని ప్రకారం ముందుకెళ్లాలి. ఇప్పుడు అందరిపై బాధ్యత ఉంది. కొత్త

సూర్య


శనివారం 19 అక్టోబర్, 2024

## ప్రజలు మనల్ని విశ్వసించారు..

# అందరిపై బాధ్యత ఉంది

**(మొదటిపేజి తరువాయి)** ఎమ్మెల్యేలు 65 మంది ఉన్నారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల్లో దాదాపు 80 మంది వరకు కొత్తవారే. కుటుంబంలోనే భేదాభిప్రాయాలు ఉంటాయి. ఫ్యామిలీని ఐక్యంగా ఉంచేందుకు ఇంటిపెద్ద ఆలోచిస్తుంటారు. రాజకీయ పార్టీ కూడా అంతే. నాపై ఆ బాధ్యత ఉంది. అధికారంలోకి రాగానే 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రాష్ట్రంలో ఏ అరాచకం చూసినా దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. కేంద్రంలో అనుకూల ప్రభుత్వం వచ్చింది కనుక నిలదొక్కుకుంటున్నాం. 16,437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం భూ ఆక్రమణలపైనే ఉన్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు. ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ముఖ్యం. వరదలు వస్తే ఎలా పనిచేశామో చూశాం. యుద్ధప్రాతిపదికన పనులు చేశాం.. అందరినీ ఆదుకున్నాం.

**ప్రధాని మోదీ నుంచి నేర్చుకోవాలి..** చండీగఢ్‌లో



హరియాణా సీఎం ప్రమాణస్వీకారం తర్వాత ఎన్డీయే సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ 5 గంటల పాటు అక్కడ కూర్చున్నారు. మోదీ అంతసేపు ఉండాల్సిన అవసరం లేదు. కానీ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు. మోదీ నుంచి నేర్చుకోవాలి. ఆయన పట్టుదల, కృషి వల్లే మూడోసారి ప్రధాని అయ్యారు. ఆరుసార్లు గుజరాత్‌లో భాజపా గెలిచింది. మూడోసారి హరియాణాలో విజయం సాధించారు. సమష్టిగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఏం చేసినా ప్రజలను దృష్టిలో ఉంచుకుని చేశారు. దేశంలో ఎవరికీ దక్కని విజయం మోదీకి దక్కిందంటే దాని వెనుక కఠోరమైన శ్రమ, క్రమశిక్షణ ఉన్నాయి. ఎక్కడా తప్పు చేయకుండా పార్టీని ఆయన కాపాడుకుంటూ వస్తున్నారు"అని చంద్రబాబు కొనియాడారు.

## ఇకపై సుప్రీంకోర్టులో

# అన్ని కేసుల విచారణ

**(మొదటిపేజి తరువాయి)** తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## హసీనా హయాంలో.. ధిక్కరిస్తే చీకటి జైలుకే?

**హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని హౌస్ ఆఫ్ మిర్రర్‌గా పిలిచే ఆ చీకటి జైళ్లలో బంధించారనే ఆరోపణలు ఉన్నాయి.**

రిజర్వేషన్లపై విద్యార్థుల ఆగ్రహానికి గురై పదవి నుంచి వైదొలిగిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమెపై



ప్రస్తుత బంగ్లా ప్రభుత్వం అరెస్టు వారెంటు జారీ చేసింది. ఈ క్రమంలో ఆమెకు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రాజకీయ ప్రత్యర్థులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పే వారిని 'హౌస్ ఆఫ్ మిర్రర్'గా పిలిచే చీకటి జైళ్లలో బంధించారనే ఆరోపణలు ఉన్నాయి. వారిలో కొందరు చనిపోగా.. వందలాది మంది కనిపించకుండా పోయారనే వాదన ఉంది. వీటికి సంబంధించిన సంచలన విషయాలతో ది న్యూయార్క్ టైమ్స్ తాజా కథనం ప్రచురించింది. బంగ్లాదేశ్ ప్రధానిగా 2009లో షేక్ హసీనా అధికారం చేపట్టిన తర్వాత.. ప్రభుత్వ వ్యతిరేక శక్తులపై అణచివేత మొదలుపెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించినా, నిరసనలో భాగంగా రోడ్లను నిర్బంధించినా.. ఆందోళనకారులను భద్రతా దళాలు అదుపులోకి తీసుకునేవి. వీరిని ఎటువంటి విచారణ లేకుండా రహస్య జైళ్లలో ఉంచేవారు. 2009 నుంచి దాదాపు 700 మంది అదృశ్యమైనట్లు మానవ హక్కుల సంఘాల అంచనా. వాస్తవంగా ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండొచ్చని వాదన. బంగ్లాదేశ్ సైన్యం భూగర్భంలో అనేక రహస్య నిర్బంధ కేంద్రాలను నిర్మించింది. వీటినే 'ఐనాఘర్'గా పిలుస్తారు. ఇందులో ఉండే ఖైదీలు తమను కాకుండా మరో వ్యక్తిని చూడలేరు. అందుకే వాటిని 'హౌస్ ఆఫ్ మిర్రర్'గా వ్యవహరిస్తారు. కిటికీలు కూడా ఉండవు. చేతికి ఎప్పుడూ సంకెళ్లు ఉంటాయి. వరుసగా గదులు ఉన్నప్పటికీ.. ఒకరినొకరు చూసుకునే వీలుండదు. ఓ మూలకు టాయిలెట్లు ఉంటాయి. ప్రతి సెల్‌లో ఎగ్జాస్ట్ ఫ్యాన్ మాత్రం ఉంటుంది. బయట ప్రపంచానికి సంబంధించి ఏ చిన్న వార్త కూడా జైలర్లు ఖైదీలకు చెప్పరు. వీటి నిర్వహణను సైన్యానికి చెందిన నిఘా విభాగం చూసుకుంటుంది. ఇక్కడ ఖైదీలు టార్చర్ అనుభవించాల్సిందే. తరచూ వైద్య పరీక్షలు, ఐదారు నెలలకొకసారి జుట్టు కత్తిరించడం చేసినప్పటికీ.. ఖైదీలను మానసికంగా హింసించడమే సైన్యం ఉద్దేశం అని ది న్యూయార్క్ టైమ్స్ తాజా కథనంలో పేర్కొంది. బంగ్లాదేశ్‌కు చెందిన అహ్మద్ బిన్ ఖాసిం ఓ న్యాయవాది. దాదాపు ఎనిమిదేళ్లు అందులో గడిపిన ఆయన.. ఇటీవల బయటకు వచ్చారు. కళ్లకు గంతలు, చేతులకు బేడీలతో బయటకు తీసుకువచ్చారని.. తొలిసారి స్వచ్ఛమైన గాలి పీల్చుకున్నానంటూ ఓ అంతర్జాతీయ మీడియాతో చెప్పాడు. ఇలా ఈ రహస్య జైళ్లకు సంబంధించిన అనేక మంది ఖైదీలు బయటకు చెప్పినప్పటికీ.. అవి ఉన్న ప్రాంతం గురించి మాత్రం కచ్చితంగా చెప్పలేకపోవడం గమనార్హం.


## హాట్ టాపిక్‌గా మారిన

# దుబ్బాక రాజకీయం..

**చిచ్చురేపుతోన్న ప్రోటోకాల్ రచ్చ..**

దుబ్బాక నియోజకవర్గం.. ఇప్పుడు తెలంగాణలో ఈ నియోజకర్గాన్ని ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం తర్వాత ఒక్కసారిగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ పేరు మారుమోగింది. అప్పటి నుంచి ఈ నియోజకవర్గం నిత్యం వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా దుబ్బాకలో ప్రోటోకాల్ రచ్చ రేపుతోంది..

ఈ మధ్య కాలంలో ఆ నియోజకవర్గ రాజకీయం ఎప్పుడు హాట్ టాపిక్ గానే ఉంటుంది. అక్కడ ఉన్న మూడు పార్టీల నేతలు ఢీ అంటే ఢీ అని వ్యవహరిస్తూ. ఎవరికి వారు తగ్గేదేలే అన్నట్లుగా మారడంతో ఆ నియోజచర్గంలో నిత్యం ఏదో ఒక రచ్చ నడుస్తూనే ఉంది. తాజాగా




ప్రోటోకాల్ రచ్చతో మరోసారి వార్తల్లోకి వచ్చిందా నియోజక వర్గం. ఇంతకీ ఏంటా నియోజక వర్గం, కథేంటో ఇప్పుడు తెలుసు కుందాం.. అప్పటి టీఆర్ఎస్ పార్టీ ఓటమి మొదలైన దుబ్బాక నియోజకవర్గం ఇప్పుడు పొలిటికల్‌గా హాట్ టాపిక్‌గా మారింది. దుబ్బాక రాజకీయం రోజు రోజుకు రసవత్తరంగా మారుతోంది. అక్కడ ఏ పార్టీ ప్రోగ్రాం జరిగిన ఎదో ఒక గొడవ జరగడం వార్తల్లోకి ఎక్కడం పరిపాటిగా మారుతోంది. గొడవలు ఎందుకులే మన పని మనం చేసుకుందాం అనే లీడర్ అస్సలు కనిపించడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ఇక్కడ ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందని ఇటీవల జరిగిన సంఘటనలు చూస్తుంటే అర్థమవుతోంది. ఈ మూడు పార్టీల నేతలకు క్షణం కూడా పడడం లేదు. దీంతో ఎవరికి వారు ప్రోగ్రాం చేసుకున్న ఎదో ఒక రకంగా గొడవ జరుగుతూనే ఉంది. ఈ నియోజకవర్గ పరిధిలో ఏ పార్టీ ప్రోగ్రామ్ అయిన జరుగుతుంది అంటే ఇక్కడ ఉన్న పోలీస్‌లకు టెన్షన్ మొదలవుతుంది. ఎప్పుడు ఏ గొడవ జరుగుతుందో అని పోలీసులు సైతం టెన్షన్ పడే పరిస్థితి నెలకొంది. ఇక రానురాను ఈ గొడవలు పెరుగుతూనే ఉన్నాయి కానీ తగ్గడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రోటోకాల్ వివాదం తీవ్ర స్థాయిలోకి వెళ్లిందట. మొన్నటికి మొన్న ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ఓ కార్యక్రమానికి వస్తే కూడా అక్కడ ప్రోటోకాల్ రగడ జరిగింది. నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సభ వేదిక పైకి ఎక్కగానే బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున్న గొడవకు దిగారు. మరో వైపు బీజేపీ నేతలు కూడా పెద్ద ఎత్తున్న నినాదాలు చేయడంతో ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ప్రోగ్రాం మధ్యలో నుండే వెళ్లిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. కాగా ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభకర్ రెడ్డి.. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఇద్దరికి ఒకరు అంటే ఒకరికి అసలు పడడం లేదని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. వీరికి తోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కూడా వీరితో ఉప్పు నిప్పు లాగే ఉంటున్నారని, అందుకే ఈ నియోజకవర్గ పరిధిలోని ఈ మూడు పార్టీల కార్యకర్తలు కూడా వారి వారి నేతల తీరుగానే ఉంటున్నారని చర్చ నడుస్తోంది. అందుకే ఇక్కడ ఉన్న మూడు పార్టీల మధ్య ఎప్పుడు ఎదో ఒక గొడవ జరుగుతూనే ఉంది. మొన్నటికి మొన్న దుబ్బాకలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పర్యటనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహం చూపించారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం నెలకొని తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. దుబ్బాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కాన్వయ్‌ని అడ్డుకునేందుకు ప్రయత్నించారని, బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. అంతటితో ఆగకుండా కాంగ్రెస్ నాయకులకు పోటీగా రంగంలోకి దిగారు. శివాజీ చౌక్ వద్దకు ఎమ్మెల్యే కాన్వయ్ వస్తుండగా..కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు స్పందిస్తూ కాంగ్రెస్‌కు, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం

**(మొదటిపేజి తరువాయి)** భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, దానకిశ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ వర్సిటీకి శంకుస్థాపన చేశారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్‌మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.



# ఏపీలో స్కూల్స్‌కు గుడ్ న్యూస్..

**స్టూడెంట్స్‌కు పండగే..**

ఏపీలోని పాఠశాలలకు గుడ్ న్యూస్ చెప్పారు మంత్రి నారా లోకేశ్. వార్షిక గ్రాంట్ల వినియోగానికి భారీగా నిధులు విడుదలు చేశారు. పాఠశాలల నిర్వహణకు, పరిశుభ్రత, నిరంతర అభివృద్ధికి, స్వచ్ఛత కార్యక్రమాలకు, విద్యుత్ చార్జీల చెల్లింపులకు.. ఇతరత్రా ఖర్చుల కోసం ఈ ఫండ్స్ రిలీజ్ జరిగింది.

విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ చొరవతో పాఠశాలల నిర్వహణకు వందకోట్లకు పైగా విడుదల అయ్యాయి. దీంతో పాఠశాలల నిర్వహణ నిధుల కోసం వ్యయప్రయాసలు



భరించే ప్రధానోపాధ్యాయులకు ఉపశమనం లభించనుంది. కోవిడ్ తర్వాత పాఠశాలలకు సంబంధించిన కాంపోజిట్ గ్రాంట్లను, మండల రిసోర్సు కేంద్రాల నిర్వహణ నిధుల కొరత నెలకుంది. నిధులలేమితో పాఠశాలలు సమస్యల వలయాలుగా మారిన దుస్థితి రాష్ట్రవ్యాప్తంగా ఉందని గుర్తించిన విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నిధుల విడుదలకు మార్గం సుగమం చేశారు. విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ చొరవతో 2024-25 సంవత్సరానికి గానూ ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 855 పీఎం శ్రీ పాఠశాలలకు వార్షిక గ్రాంట్ల వినియోగం కింద మొత్తం రూ. 8.63 కోట్లు, కేజీబీవీల్లో డైట్-మెయింటెనెన్స్ ఖర్చులకు రూ. 35.16 కోట్లు, మండల రిసోర్సు కేంద్రాలకు రూ. 8.82 కోట్లు విడుదల చేశారు. రాష్ట్రంలో పీఎం శ్రీ పాఠశాలలు, కేజీబీవీలు, మిగిలిన 40728 ప్రాథమిక, మాధ్యమిక, సీనియర్ సెకండరీ పాఠశాలలకు కూడా రూ.51.90 కోట్లు స్కూల్ కాంపోజిట్ నిధులు ఇచ్చారు. ప్రతి పాఠశాలకు 50 శాతం చొప్పున కాంపోజిట్ గ్రాంట్లు రెండు మూడు రోజుల్లో విడుదల చేయనున్నారు. ఈ నిధులు ఆయా పాఠశాలల నిర్వహణకు, నిరంతర అభివృద్ధికి, పాఠశాల పరిశుభ్రత, స్వచ్ఛత కార్యక్రమాలకు, విద్యుత్ చార్జీల చెల్లింపులు, సుద్దముక్కలు, డస్టర్స్, చార్టులు, పాఠశాల విద్యా సామగ్రి (%టూవీ%), రిజిస్టర్లు, రికార్డులు తదితర స్టేషనరీ కొనుగోలు చేయడానికి వెచ్చించేందుకు కేటాయించారు. పాడైపోయిన పాఠశాల సామగ్రి, వినియోగపడని క్రీడా సామగ్రి బాగు చేయడానికి నిధులు అందుబాటులోకి తెచ్చారు. పాఠశాలల్లో ప్రయోగశాలలు, ఇంటర్నెట్, నీరు, ఉపకరణాలు కోసం నిధులు ఖర్చు చేయొచ్చు. విద్యా సంబంధిత దినోత్సవాలు, రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ సమస్యలు గుర్తించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, అధికారులతో చర్చించిన తరువాత అత్యవసరంగా నిధులివ్వాల్సిన అవసరం ఉందని గుర్తించి భారీగా నిధులు విడుదల చేశారు.

# గుంటూరులో డ్రగ్స్ కలకలం..

**స్టన్ అయ్యే విషయాలు చెప్పిన పోలీసులు**

గుంటూరులో డ్రగ్స్ కలకలం రేపుతున్నాయి. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు అనుమానితుల్ని పోలీసులు గుర్తించారు. బెంగళూరు నుండి గుంటూరు వస్తున్న ట్రావెల్ బస్సులో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి లగేజ్ చెక్ చేయగా 68 గ్రాముల డ్రగ్స్ దొరికింది. వారిద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు డ్రగ్స్ ఎక్కడి నుండి తీసుకొస్తున్నారో అన్నదానిపై విచారణ ప్రారంభించారు.

రాత్రి సమయంలో గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద కోలాహలంగా ఉంది. ఇతర ప్రాంతాలకు వెళ్లే బస్సులు, వస్తున్న బస్సులతో ఆ ప్రాంతమంతా రద్దీగా ఉంది.




ప్రయాణీకులు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. అయితే అదే సమయంలో కొత్తపేట పోలీసులు ఆర్టిసి బస్టాండ్ వద్దకు వచ్చారు. అటుగా వెలుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఆపారు. బస్సులో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. వారికొచ్చిన ముందుస్తు సమాచారం మేరకు ఆ బస్సులో వారందరిని చెక్ చేశారు. వారికొచ్చిన సమాచారం నిజమే అయింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు అనుమానితుల్ని పోలీసులు గుర్తించారు. బెంగళూరు నుండి గుంటూరు వస్తున్న ట్రావెల్ బస్సులో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి లగేజ్ చెక్ చేయగా 68 గ్రాముల డ్రగ్స్ దొరికింది. వారిద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు డ్రగ్స్ ఎక్కడి నుండి తీసుకొస్తున్నారో అన్నదానిపై విచారణ ప్రారంభించారు. పెడ్లర్ బెంగళూరులో ఉన్నట్లు అనుమానితులు చెప్పడంతో ప్రత్యేక పోలీస్ బృందం బెంగళూరికి బయలు దేరింది. రవాణా చేస్తున్న వారితో పాటు వారికి విక్రయించిన వారిని అదే విధంగా కొనుగోలు చేసే వారిని గుర్తించే పనిలో పోలీసులు పడ్డారు. అయితే గతంలోనూ కొంతమంది గుంటూరుకు చెందిన డ్రగ్స్ రవాణా చేసే వారిని పోలీసులు హైదరాబాద్లో పట్టుకున్నారు. దీంతో ఈ డ్రగ్స్ రవాణా చేసిన వారికి గత నేరస్తులతో సంబంధం ఉందా లేదా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజ్ ఉండడంతో విద్యార్థులనే టార్గెట్ చేసి కొంతమంది డ్రగ్స్ రవాణా చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే గుంటూరు పోలీసులు ఎప్పటికప్పుడు కాలేజ్ హాస్టల్స్‌పై తనిఖీలు చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీసులు పకడ్బందిగా చర్యలు చేపట్టినా అడపాదడపా గుంటూరు కేంద్రంగా డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపుతోంది.

# వాహనదారులు జర జాగ్రత్త..

**ఓ పెట్రోల్ బంకులో పెట్రోల్‌తో పాటు నీళ్లు కూడా వచ్చాయి. వాహనదారులు పెట్రోల్ కొట్టించుకున్న కొద్దిసేపటికి బండి ట్రబుల్ ఇవ్వడంతో చెక్ చేయగా పెట్రోల్‌లో నీళ్ళు కలిసినట్లు గుర్తించారు. ఇంతకీ ఈ సంఘటన ఎక్కడ జరిగింది? పెట్రోల్ బంకులోకి నీళ్లు ఎలా వచ్చాయి? అనేది మీరే చూడండి...!**

అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరులోని నయారా పెట్రోల్ బంకులో పెట్రోల్‌తో పాటు నీళ్లు కూడా వచ్చాయి. అయితే వాటిని గమనించని పెట్రోల్ బంకు సిబ్బంది వాహనదారులు అలాగే పెట్రోల్‌ను ఫిల్ చేశారు. దీంతో వాహనదారులు పెట్రోల్ కొట్టించుకున్న కొద్దిసేపటికి బండి ట్రబుల్ ఇవ్వడంతో చెక్ చేయగా పెట్రోల్‌లో నీళ్ళు కలిసినట్లు గుర్తించి సిబ్బందికి చెప్పారు. ఆయనా సిబ్బంది పట్టించుకోకుండా వచ్చిన వాహనాలకు అలానే పెట్రోల్ ఫిల్ చేస్తూ ఉండడంతో ఒక వ్యక్తి బండిలో కాకుండా ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోల్ ఫిల్ చేయమనడంతో సిబ్బంది చేసేదేమీ లేక బాటిల్లో కొట్టారు. అంతే పెట్రోల్ నీరు కలిసి ఫీల్ అవుతున్నాయని గమనించారు దీంతో సీజైన వాహనదారులకు కొంతమేర నష్టపరిహారం చెల్లిస్తామని నయారా బంక్ యాజమాన్యం తెలిపినట్లు సమాచారం. అయితే అసలు పెట్రోల్ బంక్‌లో ట్యాంక్‌లోకి నీళు ఎలా చేరాయి అని ఆరా తీస్తే గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎక్కువ మోతాదులో వర్షాలు కురిసాయి. అంతేకాకుండా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీంతో బంకులోకి కూడా వర్షపు నీరు చేరడంతో ఆ నీరు ట్యాంక్లోకి వెళ్లిందని తెలుస్తుంది. పెట్రోల్ బంక్ నిర్వహించేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ట్యాంక్ లోనికి ఎటువంటి నీళ్లు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి. అయితే నయారా బంకు యాజమాన్యం అలా చేయకపోవడం వల్లే తమ బండ్లు అన్ని సీజ్ అయినట్లు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా నీరు వస్తుందని చెప్పినా కనీసం సిబ్బంది పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితులు ఎక్కువ అవ్వడంతో చేసేదేమీ లేక యాజమాన్యం వాహనదారులకు నష్టపరిహారం చెల్లించడానికి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది.

### ప్రజలపై మోపిన ట్రూ అప్ చార్జీల భారాన్ని

# వెనక్కి తీసుకోవాలి

**స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలి-సి పి ఎం**

**కాకినాడ బ్యూరో/సామర్లకోట అక్టోబర్18సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై విధించిన ట్రూ అప్ చార్జీల ను వెంటనే రద్దు చేయాలని సిపిఎం పట్టణ కమిటీ




సామర్లకోట ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఎలక్ట్రికల్ డి ఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పట్టణ కార్యదర్శి కరణం ప్రసాద్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్యాయంగా ప్రజలపై విద్యుత్ వారాలు మోపిందని చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా తీవ్రంగా విమర్శించి నాడు అధికారంలోకి వస్తే వెంటనే ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేస్తానని పలికి నేడు అదే ట్రూ అప్ చార్జీల విధానాన్ని కొనసాగిస్తున్నాడని విమర్శించారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయి సగటు జీవనం కష్టంగా ఉన్న తరుణంలో కొత్తగా 8144 కోట్లు విద్యుత్ భారాలు మోపి ప్రజలను మరింత కష్టాల్లోకి నెడుతున్నారని అన్నారు. అధిక ధరకు విద్యుత్ కొన్నామని దానివల్ల నష్టం వచ్చిందని చెప్పి ఆ నష్టాన్ని ప్రజలపై వేయడం దారుణమని అన్నారు. అదేవిధంగా స్మార్ట్ మీటర్లు పేరుతో సామాన్యుడి నడ్డి విరిచే కార్యక్రమం జరగనుందని హెచ్చరించారు. సామాన్యుడు రీచార్జ్ చేస్తేగాని ఇంట్లో లైటు వెలగని పరిస్థితికి తీసుకొస్తారని విమర్శించారు. అందువల్ల ట్రూ అప్ ఛార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శులు కరణం గోవిందరాజు,విపత్తి కొండలరావు, నాయకులు బాలం శ్రీనివాస్, బాలం హరిబాబు, సురేష్, వీరబాబు ,పవన్, కరణం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

# పుట్టినరోజు వేడుకలు

**కాకినాడ బ్యూరో జగ్గంపేటఅక్టోబర్ 18సూర్య న్యూస్** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల



నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట రావులమ్మ ఆలయం ఎదురుగా ఉన్న స్థలంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు వరుపుల సుబ్బారావు, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రమణ్యం, చైతన్య రాజు, గన్ని కృష్ణ, నిమ్మకాయల రంగనాథ్, రాజా సూరిబాబు రాజు, రాజోలు మాజీ జడ్పిటిసి సాయిబాబా రాజు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసచార్యులు, సుంకర తిరుమల కుమార్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు 20వేల మంది పైగా విచ్చేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగానే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బొకేలు, పూలదండలు వద్దని చెప్పడంతో పెన్నులు పుస్తకాలు మొక్కలు తీసుకుని ఎమ్మెల్యేకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### విద్యుత్ కార్యాలయం ముందు

# సిపియం పార్టీ నాయకులు ధర్నా

**హిందూపురం అక్టోబర్18సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిఈ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది.అనంతరం



డిఈ కార్యాలయంలో అధికారి కృష్ణవేణి కి వినతి పత్రం అందచేసిన సిపిఎం నాయకులు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రత్యక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం గురించి. ప్రజలపై బాదుడే బాదుడు అని మాట్లాడినారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉమ్మడి బాదుడు మొదలైంది. విద్యుత్తు పేరుతో 814 కోట్లు ఇంధన సర్దుబాటు చార్జీల ట్రూ అప్ చార్జీల పేరుతో. కరెంటు వాడు తున్న వారిపై రెండు కోట్ల మంది వినియోగదారులపై భారం వేయడానికి రంగం సిద్ధం చేశారు. 18వ తేదీన విద్యుత్తు నియంత్రణ మండలి మొక్కుబడి తంతులాగా బహిరంగ విచారణ జరుపబోతుంది 20 22, 2023 సంవత్సరం సంబంధించి వాడకున్న కరెంటు బిల్లులు కట్టనప్పటికీ. ప్రజలు కట్టిన బిల్లులు చాలాడం లేదు అని మళ్లీ ఇప్పుడు రెండు సంవత్సరాల తర్వాత జనం దగ్గర. వసూలు చేయడానికి ట్రూ అప్ సర్దుబాటు పేరుతో కూటమి ప్రభుత్వం. నెలకు సగటున వినియోగదారులపై 350 కోట్ల భారం పడుతుందని శ్రీనివాస్ అన్నారు. పాత ప్రభుత్వం బాదుడే బాదుడని ప్రజలపై కరెంటు చార్జీలు పెంచారు. మేము అధికారంలోకి వస్తే చార్జీలు పెంచమని హామీ ఇచ్చారు కూటమి ప్రభుత్వం. మాట మార్చి ఎప్పుడు కరెంటు చార్జీలు పెంచడానికి ప్రయత్నం చేయడం ప్రజలను మోసం చేయడమే. చరిత్రలో ఇంత ట్రూ అప్ చార్జీలు భారం వేయడం అనేది ఏనాడు లేదు దీన్ని పూర్తిగా రద్దు చేయాలని అసలు ట్రూ ఆఫ్ చార్జీల విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికే ప్రజలు అనేకరకములైన నిత్యావసర సరుకుల ధరలు పెరిగి చాలీచాలని ఆదాయాలతో కోట్లాదిమంది జనం జీవనం గడుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇతర భారాలతో పాటు, మళ్ళీ కరెంటు చార్జీలు పెంచడం సరైనపద్ధతి కాదు,ప్రభుత్వం ఈ పద్ధతుల్లోనే పరిపాలన చేస్తే సిపిఎం పార్టీగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని తెలియజేస్తూ హెచ్చరిస్తున్నాం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, సిఐటియు నాయకులు రాము, సదాశివరెడ్డి, పట్టణ నాయకులు ఆంజనేయులు, నందీశ్వర, నాగప్ప, గోపాల్, పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టులపై దాడులు అరికట్టి రక్షణ కల్పించాలి

**పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జేవీ సంతోష్ కి వినతి పత్రం అందజేసిన నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నాయకులు**

**నరసరావుపేట అక్టోబర్ 18సూర్య న్యూస్ :** జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ జర్నలిస్టుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక జర్నలిస్టు అసోసియేషన్.. అతి తక్కువ కాలంలో భారత దేశంలోనే ఎక్కువ సభ్యులను కలిగిన అసోసియేషన్ గా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ గుర్తింపు పొందింది. జర్నలిస్టుల సంక్షేమానికి ఎన్నో రకాల పోరాటాలు చేసినా కూడా జర్నలిస్టుల బ్రతుకుల్లో ఎలాంటి మార్పు లేకపోవడం తో జర్నలిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయింది.జర్నలిస్టుల సంక్షేమానికి "జర్నలిస్టుల కార్పొరేషన్" ను ఏర్పాటు చేస్తేనే ఫలితం ఉంటుందన్న ఉద్దేశంతో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీల నాయకులను కలిసి జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటు, జర్నలిస్టుల రక్షణ కొరకు కఠిన చట్టాలు చేసే వరకు నిరంతరం పోరాటానికి సిద్ధమయింది.ఈ నేపథ్యంలోనే జర్నలిస్ట్ సోదరులకు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని 28 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేంద్ర బాబు ఆధ్వర్యంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఏ.ఆర్.ఏ) పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జేవీ సంతోష్ ని కలిసి జర్నలిస్టులపై దాడులు అరికట్టి రక్షణ




కల్పించాలని, జర్నలిస్టుపై దాడులకు నివారణకు కఠిన చట్టాలు అమలు చేయాలని వినతి పత్రాన్ని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జేవీ సంతోష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై మీరు చేసే అవిశ్రాంత పోరాటానికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎన్.ఏ.ఆర్.ఏ నాయకులకు తెలియచేసారు. పత్రికా స్వేచ్ఛ ప్రతీ సమాజానికి, వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైనది. ఆ దేశంలోకానీ, సమాజంలో కానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించడమంటే ఆ సమాజాన్ని అంధకారంలోకి నెట్టివేయడమన్నారు. జర్నలిస్టులపై దాడులు నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలియజేశారు. అనంతరం నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఛైర్మన్ డాక్టర్ బండి సురేంద్రబాబు పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జేవీ సంతోష్ కు శాలువా తో సన్మానించారు.పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జేవీ సంతోష్ కలిసిన వారిలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు, ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ మద్దినేని మానస, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు మక్కెన సురేంద్రబాబు, ఖాదర్ వలీ, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, సురేష్, ముక్తార్, నల్లూరి ప్రదీప్ కుమార్, జయరాజు, పి వెంకటేశ్వర్లు, కోటయ్య, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో

# 50 శాతం ఫీజు రాయితీనీ కల్పించాలి

**మంత్రి గొట్టిపాటి ని కోరిన నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు**


**అమరావతి అక్టోబర్ 18సూర్య న్యూస్** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం స్వచ్ఛందంగా ప్రజాసేవ చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల



పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు జరిగేలా చూడాలని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ %d% ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే రిపోర్టర్లతో పాటు స్ట్రింగర్లుగా, కాంట్రిబ్యూటర్లుగా పనిచేస్తున్న వారికి ఒకటి, రెండు సంస్థల లో నామమాత్రపు గౌరవ వేతనం వస్తుంది. చాలా సంస్థలలో అది కూడా అందని పరిస్థితి నెలకొంది. జీతభత్యాలు లేకుండా సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులు పిల్లల పాఠశాలల ఫీజులు చెల్లించే స్థితిలో లేరు. జర్నలిస్టుల దుర్భర పరిస్థితులు పూర్తిగా తెలిసిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అమలయ్యేలా పెద్ద మనసుతో రాష్ట్ర వ్యాప్తంగా అమలు అయ్యేలా సర్క్యులర్ను జారీ చేసేలా విద్యాశాఖను కు ఆదేశాలు ఇప్పించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని కోరినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు, ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ మద్దినేని మానస, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు మక్కెన సురేంద్రబాబు, ఖాదర్ వలీ, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, సురేష్, ముక్తార్, నల్లూరి ప్రదీప్ కుమార్, జయరాజు, పి వెంకటేశ్వర్లు, కోటయ్య, జయప్రకాష్ తదితరులు ఉన్నారు.

# జిల్లా అధ్యక్షులు కలిసిన బిజెపి నాయకులు

**పామిడి అక్టోబర్ 18 సూర్యన్యూస్** అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షుడు సందు శ్రీనివాసరెడ్డిని శుక్రవారం మామిడి పట్టణానికి చెందిన బిజెపి నాయకులు మర్యాద



పూర్వకంగా కలిశారు. అనంతరం బిజెపి పార్టీ గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమిలో మన మందరం కలిసి ప్రభుత్వానికి అండగా నిలబడి గుమ్మలూరు జయరాం చెప్పి కార్యకర్తలకు చేపించే విధంగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి లక్ష్మీదేవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

### ఆలూరు గిరిజన పాఠశాల (APTWR)కు

# మౌలిక వసతులు కల్పించండి

**గురుకులం సెక్రటరీ రమణమూర్తిని కలిసి సమస్యను వివరించిన జిల్లా తెదేపా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్**

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 18 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వం ద్వారా నడపబడుతున్న బాలికల గిరిజన పాఠశాల (ఏపీటీడబ్ల్యూఆర్ - గర్ల్స్) నెలకొన్న





సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కర్నూలు జిల్లా తెదేపా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన గురుకులం సెక్రటరీ రమణమూర్తిని కలిసి ఆలూరు బాలికల గిరిజన పాఠశాల గూర్చి వివరించారు. ఇందులో భాగంగా ఆలూరు లో ఉన్న గిరిజన పాఠశాల ఏషియా బుక్ ఆఫ్ రికార్డుసారి సాధించిందని మరిన్ని ఎన్నో ప్రతిభా పురస్కారాలను సైతం అందుకున్నదని అన్నారు. అంతేకాకుండా ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో ఈ పాఠశాల ఉండడం వల్ల ఎంతోమంది నిరుపేద తల్లిదండ్రులకు మరియు వారి పిల్లలకు ఉత్తమ భవిష్యత్తును అందిస్తోందని అన్నారు. అయితే ఇలాంటి అనుకూలమైనటువంటి గురుకుల పాఠశాలలో అనేక సమస్యలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు ఇందులో భాగంగానే విద్యార్థులకు ఇక్కడ పాఠశాలలో మౌలిక వసతులు సదుపాయాలు లేవని ఇక్కడ ఎంతో మెరుగైన ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నా కూడా ప్రస్తుతం కొన్ని సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే గురుకుల పాఠశాలకు బాలురు మరియు బాలికలు వేరువేరుగా నూతన భవనాలు ఏర్పాటు చేసి అందులో మెరుగైన వసతులతో విద్యార్థులకు నూతన విద్యా ప్రమాణాలతో కూడిన విద్యను అందించేలా చర్యలు చేపట్టాలని దీంతో ఇంకా మరెంతోమంది విద్యార్థులు ఇక్కడ మరెన్నో రికార్డులను సాధించి, అనేక మంది విద్యార్థులు ప్రతిభావంతులుగా తయారు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన గురుకుల సెక్రటరీ రమణమూర్తిని కలిసి నూతన విద్యా ప్రమాణాలతో ఆలూరు గురుకులం పాఠశాల రూపురేఖలను మార్చాలని విన్నవించారు.

# ఉద్యమంలా చెట్లను పెంచాలి

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 18 సూర్య న్యూస్** వృక్ష సంపద ఆధారంగానే భవిష్యత్తులో మానవాళి మనుగడ ఆధారపడి ఉన్నందున ఒక ఉద్యమంగా చెట్లను నాటి పెంచాలని లయన్స్ క్లబ్ కాకినాడ ఎలైట్ అధ్యక్షులు ఎం ఎస్ ఆర్ వి సత్యనారాయణ పేర్కొన్నారు.స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో లయన్స్ క్లబ్ కాకినాడ ఎలైట్ సభ్యులు ఆదిత్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సత్యనారాయణ





మాట్లాడుతూ భావితరాలకు ఆక్సిజన్ కొనే పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఇంటి ముందు మొక్క నాటాలని అన్నారు. అదేవిధంగా పుట్టినరోజు నాడు ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ఆదిత్య జన్మదినోత్సవ సందర్భంగా మొక్కలు నాటడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి సత్యనారాయణ ,సత్తిరెడ్డి, అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీనీ కల్పించాలి

**పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ను కోరిన ఎన్ఏఆర్ఏ**

**నరసరావుపేట అక్టోబర్ 18 సూర్య న్యూస్ :** ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం స్వచ్ఛందంగా ప్రజాసేవ చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీనీ వెనుకబడిన జిల్లా ఆయన పల్నాడు జిల్లా వ్యాప్తంగా అమలు జరిగేలా చూడాలని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు కి వినతి పత్రం అందజేసారు.వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీనీ కల్పించడానికి ఆర్డర్ జారీ చేస్తానని ఈ సంధ్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు జర్నలిస్ట్ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే రిపోర్టర్లతో పాటు స్ట్రింగర్లుగా, కాంట్రిబ్యూటర్లుగా పనిచేస్తున్న వారికి ఒకటి, రెండు సంస్థల లో నామమాత్రపు గౌరవ వేతనం వస్తుంది. చాలా సంస్థలలో అది కూడా అందని పరిస్థితి నెలకొంది. జీతభత్యాలు లేకుండా సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులు పిల్లల



పాఠశాలల ఫీజులు చెల్లించే స్థితిలో లేరు. జర్నలిస్టుల దుర్భర పరిస్థితులు పూర్తిగా తెలిసిన మీరు జర్నలిస్టుల పిల్లలకు రాయితీతో కూడిన విద్య అమలయ్యేలా పెద్ద మనసుతో ఆర్డర్ ను జారీ చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ని కోరినట్లు తెలియజేశారు. మానవతా దృక్పథంతో 50 శాతం రాయితీని ఇప్పించి జర్నలిస్టుల పిల్లలకు మంచి జరిగేలా చూస్తానని హామీ ఇచ్చిన పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు కు డాక్టర్ సురేంద్ర బాబు కృతజ్ఞతలు తెలియచేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ని కలిసిన వారిలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు, ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ మద్దినేని మానస, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు మక్కెన సురేంద్రబాబు, ఖాదర్ వలీ, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, సురేష్, ముక్తార్, నల్లూరి ప్రదీప్ కుమార్, జయరాజు, పి వెంకటేశ్వర్లు, కోటయ్య, జయప్రకాష్, తదితరులు ఉన్నారు.

### తుగ్గలి పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన

# జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

**నేరాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి**

**పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**తుగ్గలి అక్టోబర్ 18సూర్య న్యూస్** తుగ్గలి పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ శుక్రవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌లో





నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు.బాధితులు పోలీసు స్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రజలకు అవగాహన చేయాలన్నారు.జిల్లా ఎస్పీ తో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ, సిఐలు ప్రసాద్, గుణశేఖర్ బాబు, పులిశేఖర్, తుగ్గలి ఎస్సై క్రిష్ణమూర్తి ఉన్నారు.

# నేరాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి

**జొన్నగిరి పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్**

**పత్తికొండ అక్టోబర్ 18సూర్య న్యూస్** జొన్నగిరి పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపియస్ శుక్రవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.పోలీస్



స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు,వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ ,ఎక్సైజ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ,సిఐలు ప్రసాద్, గుణశేఖర్ బాబు, పులిశేఖర్, జొన్నగిరి ఎస్సై జయశేఖర్ తదితరులు ఉన్నారు.

# పల్లె పండుగ ద్వారా పల్లెలు అభివృద్ధి

**టిడిపి యువ నాయకులు నేమకల్లు మేకల రవి యాదవ్**

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 18 సూర్య న్యూస్** తెలుగుదేశం ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించి పల్లెలు అభివృద్ధి చెందుటకు శ్రీకారం టిడిపి యువ





నాయకుడు నేమకల్లు రవి యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని నేమకల్లు గ్రామంలో ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో, యువోపిఆర్డి బాలన్న అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమం సచివాలయ సిబ్బంది మండల నాయకులు నేమకల్లు గ్రామ ప్రజలతో కలిసి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు టిడిపి యువ నాయకులు మేకల రవి యాదవ్,లాయర్ షేక్షావల్లి, మాజీ ఎంపీపీ మరిది సన్నప్ప, తదితరులు హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు మేకల రవి యాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాలా చెందుతుందన్నారు.నేమ్మకల్లు గ్రామానికి ఉపాధి హామీ నిధులతో 50 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు.త్వరలో పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అధికారులు గ్రామాలలో అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు సేవలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెలు అభివృద్ధి కోసం సాయ శక్తుల కృషి చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం దర్గా వీధిలో సిసి రోడ్లకు వేద పండితుల ద్వారా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధా, రెడ్డి, నగరడం పులికొండ, గుమ్మనూరు జయన్న, కాజీ పురం శ్రీధర్, నాయకులు సుంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ మారుతి, ఫీల్డ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజన్ హైస్కూల్లో జాతీయ కుష్టు నిర్మూలనపై అవగాహన సదస్సు

**యాడికి అక్టోబర్ 18 సూర్య న్యూస్** మండల కేంద్రంలో ఉన్నటువంటి విజన్ హై స్కూల్ నందు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు లెప్రసీ పైన



అవగాహన కల్పించడం జరిగింది. చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను పరీక్షించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రామచంద్ర సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, విజన్ స్కూల్ కరస్పాండెడ్ విశ్వనాథ్ మరియు విజన్ హై స్కూల్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ ట్రూఅప్ చార్జీలు ప్రజలపై పెనుభారం

**జగ్గయ్యపేట అక్టోబర్18 సూర్యన్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ట్రూఅప్ చార్జీల పేరుతో 8,114 కోట్ల రూపాయలను వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని సిపిఎం జగ్గయ్యపేట మండల కార్యదర్శి నాగమణి అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద, విద్యుత్ ఏడిఏ కర్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ట్రూఅప్ చార్జీలు పెంచడానికి నిరసిస్తూ శుక్రవారం జగ్గయ్యపేట మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏడీఏ కార్యాలయ సిబ్బందికి ట్రూఅప్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ



సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండగా కరెంటు చార్జీలు రూపాయి కూడా పెంచమని చెప్పి ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందని ఇది సరైన పద్ధతి కాదని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించి, ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని,లేనట్లయితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, కాకనబోయిన లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల నరేంద్ర, షేక్ గౌస్ మియా, భూషమ్మ, దాసరి నాగేశ్వరరావు, కె రవికుమార్, ఏస్ రామనాథం, కె రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విశాఖ డైరీ ఝలక్

**వెంకపేటలో రైతులు ఏం చేశారు..?**

**పార్వతీపురం అక్టోబర్ 18 సూర్య న్యూస్ :** లీటర్ ఆవుపాలుకు రూ. 4 తగ్గించడం అన్యాయమని విశాఖ డైరీ రైతుల ఆందోళన చేపట్టారు.పార్వతీపురం మండలం,





వెంకపేట గ్రామంలోని ఉన్నటువంటి విశాఖ డైరీ బిల్కు మిల్క్ కూలింగ్ కేంద్రం వద్ద కు చేరుకొని యాజమాన్యం తీరుపట్ల నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవలే రైతుల పట్ల విశాఖ డైరీ యాజమాన్యం తీరు సరిగ్గా లేదని, డైరీ యాజమాన్యాన్ని నమ్మి రైతులు లక్షలు పెట్టి ఆవులను కొని , పెరిగిపోతున్న పశుగ్రాసం ధరలు భరిస్తూ , ఎండనక..వాననక ఆరుకాలం కష్టబడి పాలను సేకరించి డైరీకు ఇస్తున్నామని, అయితే విశాఖ డైరీ మాత్రం రైతుల శ్రమను గుర్తించడం లేదని , అందులో భాగంగా లీటర్ ఆవుపాలుకు రూ.4 తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సంవత్సరానికి రెండు సార్లు బోనస్ లు కూడా ఇచ్చేవారని, ఇటీవలె కాలంలో వాటిని కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. మార్కెట్ లో లభిస్తున్న మంచి నీటి బాటిల్ కి ఉన్న విలువ రైతులు దగ్గర కొనుగోలు చేస్తున్న ఆవు పాలకు లేకుండా పోతుందని మండిపడ్డారు.విశాఖ డైరీ తీసుకున్న ఈ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

### శ్రీకనకదుర్గ దేవి ఆలయంలో

## మహా కుంభాభిషేకం మరియు శత చండీయాగం

**తాళ్ళపూడి అక్టోబర్ 18 సూర్య న్యూస్** తూర్పుగోదావరి జిల్లాలోని తాళ్లపూడి మండలంలో ఉన్న తాళ్లపూడి గ్రామంలో వెం చేసియున్నా శ్రీ నవదుర్గా పరివార శ్రీ చక్ర సహిత



శ్రీ కనకదుర్గ ఆలయ ప్రాంగణంలో మూడు రోజులపాటు అనగా అక్టోబర్ 21 సోమ వారం నుండి అక్టోబర్ 23 వరకు అనగా బుధవారం వరకుమహా కుంభాభిషేకం మరి యు శత చండీయాగం నిర్వహిస్తామని ఆలయ నిర్వహకులు నీలి సూర్యనారాయణ తెలిపారు అక్టోబర్ 21న నీలి సూర్యనారాయణ మరియు బేబీ రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో శతాధిక ప్రతిష్టార్య శ్రీ సిద్దేశ్వరి శ్రీ కార్తికేయ శివా ఆచార్య గురూజీ ఆచార్యత్వంలో ఆలయ అర్చకులు అల్లూరి శివప్రసాద్ నేతృత్వంలో 108 మంది దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని 22వ తేదీన శత చండీయాగం జరుగుతాదని సాయంత్రం 6 గంటలకు ప్రముఖ ప్రవచన కర్త అయిన పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తామని నీలి సూర్యనారాయణ తెలిపారు ఆ తర్వాత 23 న ఉదయం 8 గంటలకు మహా కుంభాభిషేకం మరియు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం నిర్వహిస్తామని 12 గంటల నుండి అన్నదాన వితరణ జరుగుతుందన్నారు ఈ సందర్భముగా ఆలయ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ తెలిపారు .

# పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి


**దేవనకొండ అక్టోబర్ 18 సూర్య న్యూస్** పల్లెల అభివృద్ధే లక్ష్యంగా 'పల్లె పండుగ' కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్నట్టు టిడిపి నాయకులు మల్లికార్జున గౌడ్, జనసేన నాయకులు ఉచ్చిరప్ప అన్నారు. నెల్లిబండ గ్రామంలో అభివృద్ధి పనులకు శుక్రవారం వారు



శంకుస్థాపన చేసి మాట్లాడారు.ప్రజలు తమపై ఉంచుకున్న నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా గ్రామాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

# మీకోసంకు 154 వినతులు

**పాడేరు అక్టోబర్ 18 సూర్య న్యూస్** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 154 వినతులు అందాయి.



జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్.ఓ బి. పద్మావతి సంయుక్తంగా వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అటవీ హక్కు పత్రాలు మంజూరు, భూ సమస్యలు, తాగునీటి సదుపాయాలు, రహదారులు నిర్మాణాలు, పాఠశాలలు, అంగన్వాడీ భవన నిర్మాణాలు మంజూరు చేయాలని పలువురు అర్జీలను సమర్పించారు. పాడేరు మండలం గొండెలి పంచాయతీ బతిడేపుట్టు గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు నిర్మించాలని గ్రామస్తురాలు పాత్రుని కళావతి వినతి పత్రం సమర్పించారు. ముంచంగి పుట్టు మండలం సుజన కోట గ్రామ సర్పంచ్ వెంగడ రమేష్ బీట, తోటపుట్టు, తలాబు తోట గ్రామాల్లో పాఠశాల భవనాలు, కొత్త సుజన కోట గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మించాలని కోరారు. ముంచంగి పుట్టు మండలం పెదగూడ సర్పంచ్ మండి బాబూరావు బాకు బెడ గ్రామం నుండి దొరగూడ గ్రామం వరకు గ్రావెల్ రోడ్డు, గూడ మాలిపుట్టు గ్రామంలో అంగన్వాడీ. పాఠశాల భవనాలు నిర్మించాలని వినతి పత్రాలను సమర్పించారు. డుంబ్రిగుడ మండలం కొల్లాపుట్టు పంచాయతీ 15 పివిటి కుటుంబాలు నివశిస్తున్నారని పి. ఎం. జన్ మన్లో ఇళ్లు మంజూరు చేయాలని గొల్లోరి జగబందు, ఎస్. రాజ కుమార్ వినతి పత్రం సమర్పించారు. డుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ జర్రాయి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలని మాజీ సర్పంచ్ కె. సుబ్బారావు దరఖాస్తును అందజేసారు. ముంచంగి పుట్టు మండలం జోలాపుట్టు గిరిజన సంక్షేమ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కిచెన్ షెడ్డు నిర్మించాలని తలిదండ్రుల కమిటి అధ్యక్షుడు ఎన్. దశరధ్ వినతి పత్రంలో పేర్కొన్నారు. జి.కె. వీధి మండలం జర్రెల పంచాయతీ లో జల్ జీవన్ మిషన్ పథకంలో చేపట్టిన తాగునీటి పథకాలు పూర్తి చేయాలని ఎల్. మత్స్యరాజు, వి. బాల రాజు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డి. వి. ఆర్. ఎం. రాజు, కె. వేణు గోపాల్, పంచాయితీ రాజ్ ఇ ఇ టి.కొండయ్య పడాల్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డి. డి.ఎల్. రజని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయితీ అధికారి పి. ఎస్.కుమార్, డిఆర్డిఏ పిడి వి.మురళి,రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందరబాబు సిపి ఓ ఎస్. ఎస్. ఆర్.కె. పట్నాయక్, పలువురు తాహాశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

**రైతులకు నష్టపరిహారం చెల్లించాలి...ఐకమ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన సత్యనారాయణ డిమాండ్**

**మహబూబాబాద్ అక్టోబర్ 18 సూర్య న్యూస్** బయ్యారం మండలంలోని ఏజెన్సీ లో మొక్కజొన్న తో పాటు వరి, పత్తి ప్రధానమైన పంటలు. ఏజెన్సీలో ఉన్న గిరిజనులు, గిరిజనేతర రైతాంగం మొక్కజొన్న పంటను విస్తృతంగా సేద్యం చేస్తారని, దీన్ని ఆసరా చేసుకున్న వ్యాపార వర్గాలు గిరిజన రైతులకు కల్తీ విత్తనాలు అంటగట్టి అధిక దిగుబడులు వచ్చి లాభాలు వస్తాయని అంటగట్టారు.మొక్కజొన్న మొదట్లోనే ఏపుగా పెరగలేదు. తీరా చేతికందే దశలో కంకే సరిగా రాక గింజలు కూడా కంకికి పట్టలేదు. వేలాది రూపాయలు పెట్టి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు అధిక దిగుబడులు వస్తాయని ఆశించారు. కానీ వారికి నిరాశ మిగిలింది. ఈ ప్రైవేటు వ్యాపారుల వద్ద వేలాది రూపాయలు వడ్డీకి తెచ్చి ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేస్తే మొక్కజొన్న కంకులు రాక , దిగుబడి రాని స్థితి ఉంది. అతివృష్టి వలన పంట నష్టపోయి రైతులు తీవ్రమైన నష్టానికి గురయ్యారు. దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు కనీసం పరిశీలన కూడా చేయని స్థితి నెలకొని ఉంది. నకిలీ విత్తనాలు, పురుగు మందులు మార్కెట్లో అమ్ముతున్న రెవెన్యూ శాఖ గాని, వ్యవసాయ శాఖ అధికారులు కానీ ఏమాత్రం చర్యలు



తీసుకోకుండా, పంట నష్టం పై ఎటువంటి కనీస చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తున్నారు. తక్షణమే నకిలీ విత్తనాలు అమ్మిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి పంట నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఈ అంశాలపై పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక మండల రెవెన్యూ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఐకమ్స్ మండల అధ్యక్ష కార్యదర్శులు రామగిరి బిక్షం, భానోత్ నరసింహ, నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు మురళీకృష్ణ, గంగారం బిక్షం, శివారపు శ్రీధర్ నేతకాని రాకేష్, బోనగిరి మధు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కోన ఉప్పల పాడు జడ్ పీ హైస్కూల్‌లో విద్యార్థులకు

# ఉచిత కంటి పరీక్షలు

**యాడికి అక్టోబర్ 18 సూర్య న్యూస్** మండల పరిధి లోని కోన ఉప్పల పాడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిపియంవోవో మధుసూదన రాజు జాతీయ అంధత్వ



నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 121 మంది విద్యార్థినీ విద్యార్థులలో 11 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. వారికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అంద చేస్తామన్నారు.అవసరమయిన పిల్లలకి 18 మందికి కంటి మందులు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్,చిన్న ఓబులు. ఉపాధ్యాయినులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ బల్బు రూపకర్త ఎడిసన్ వర్ధంతి

**తాళ్ళపూడి అక్టోబర్ 18 సూర్య న్యూస్** తాళ్లపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో విద్యుత్ బల్బు రూపకర్త ఎడిసన్ వర్ధంతి నిర్వహించబడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎడిసన్ గురించి విద్యార్థులకు వివరిస్తూ ఎడిసన్ పూర్తి పేరు థామస్ అల్వా ఎడిసన్‌ఈయన ఒక గొప్ప అమెరికన్ శాస్త్రవేత్త, మరియు వ్యాపారవేత్త 1847 ఫిబ్రవరి 11న అమెరికాలో జన్మించాడు తండ్రి శామ్యూల్ ఆగ్డేన్ ఎడిసన్ తల్లి నాన్సీ మాత్యూస్ ఎడిసన్. ఎడిసన్ ఆమెరికాలోని మిలాన్ అనే ప్రాంతంలో పుట్టాడు తల్లిదండ్రులకు ఏడవ చివరి సంతానం 10 సంవత్సరాల వయసు నాటికే ఎడిసన్ సొంతంగా ప్రయోగశాలను ఏర్పాటు చేసుకున్నాడు ఆర్థికంగా నిలదొక్కు కోవడం కోసం రైళ్లలో స్వీట్లు, న్యూస్ పేపర్లు అమ్మేవాడు అతి చిన్న వయసులోనే టెలిగ్రాఫ్ నమూనా యంత్రాన్ని తయారు చేసాడు ఇంకా ఎన్నో ఆవిష్కరణలు చేసాడు విద్యుత్ బల్బు,




టైప్ రైటర్, ఎలక్ట్రిక్ పెన్, గ్రామ్ ఫోన్, మోషన్ పిక్చర్ కెమెరా ఇలా ఎన్నింటినో రూపొందించాడు 1877లో ఫోనోగ్రాఫ్ కనిపెట్టినపుడు ప్రజలు సంభ్రమాశ్చ ర్యాలకు గురయ్యారు ఎడిసన్ కు మెన్లో పార్క్ మాంత్రికుడు అని పేరు పెట్టారు మేధావి అంటే ఒక శాతం ప్రేరణ, తొంభై శాతం పరిశ్రమ అనే నానుడికి నిలువెత్తు రూపం ఎడిసన్ మహాశయుడు అని చెప్పారు. చనిపోయే వరకు సరికొత్త ఆవిష్కరణల కొరకు అనుక్షణం ఆరాట పడ్డాడు. 1931 అక్టోబర్ 18న అమెరికాలోని న్యూజెర్సీలో చనిపోయాడు విద్యార్థులు కూడా ఎడిసన్ జీవితాన్నుండి ప్రేరణ పొందాల న్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యా ర్థులు, సానిటరీ ఆయా కుమారి, కార్మికురాలు వరలక్ష్మి ఉన్నారు .

### అభివృద్ధిపై ఉప సర్పంచులు,వార్డు సభ్యులు

# దృష్టి సాధించాలి

**అవగాహన సదస్సులో ఈవోపీఆర్డీ బాలన్న**

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 18 సూర్య న్యూస్** గ్రామాల్లో అభివృద్ధిపై గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అవగాహన కలిగి ఉండాలని ఈఓపిఆర్డి బాలన్న







పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరి ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఉప సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇన్చార్జి ఎంపిడిఓ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల ఉపసర్పంచులు, ప్రతి పంచాయతీకి ఇద్దరు చొప్పున వార్డు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు, యువోపిఆర్డి బాలన్న, చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ, గ్రామంలో పారిశుద్ధం వీధిలైట్లు విద్యుత్ బిల్లులు తదితర అభివృద్ధి అంశాలపై ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు అవగాహన కలిగి ఉండి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి వార్డు సభ్యుడు గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ఈ శిక్షణా తరగతుల సదస్సును ఏర్పాటు చేసిందన్నారు. అలాగే గ్రామాల్లో అభివృద్ధికి వార్డు సభ్యులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు అప్పుడే గ్రామ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరు సమావేశంలో తెలిపిన అంశాలపై దృష్టి సాధించి వారి వారి గ్రామంలో వాటిని పరిష్కరించేందుకు ఎవరి వంతుగా వారు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, పి ఆర్ ఏ ఈ భాష, టెక్నికల్ అసిస్టెంట్లు, ఆయన గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సిసింద్రీ, నరేంద్ర, నరసింహులు, నాయక్, రామాంజనేయులు, సుధీర్,ప్రమీల, తో పాటు, గ్రామాల ఉపసర్పంచులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి అనూష ఔదార్యం



**పార్వతీపురం అక్టోబర్ 18 సూర్య న్యూస్** పార్వతీపురం నియోజకవర్గ శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర సతీమణి అనూష ఔదార్యం చూపుతున్నారు. పేద విద్యార్థులకు పెన్నులు నోటు, పుస్తకాలు సమకూర్చారు. వీటిని శుక్రవారం ఉదయం నాయకులు పార్వతీపురం పట్టణంలోని కొత్తవలస పాఠశాలలోని విద్యార్థులకు అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం పేద పిల్లల విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని,తన వంతుగా ఎమ్మెల్యే సతీమణి సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలిస్తున్నారని తెలిపారు.

## ప్రక్కిలంక మావుళ్ళమ్మ కు పౌర్ణమి పల్లకి సేవ

**తాళ్ళపూడి అక్టోబర్ 18 సూర్య న్యూస్** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామ దేవత అయిన శ్రీ మావుళ్ళమ్మ తల్లి వారికి ప్రతి పౌర్ణమి కి గ్రామ ఆడపడుచులు చేత జలాభిషేకం మరియు ధూప దీప నైవేద్యాలు సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుంది దీనిలో భాగంగా ఆశ్వీజ పౌర్ణమి గురువారం నాడు గ్రామ ప్రజలు అంతా ఏకస్తులై అమ్మవారికి పౌర్ణమి రోజు సాయంత్రం పల్లకి సేవను గ్రామంలో మొట్టమొదటిసారిగా ప్రారంభించారు. ఈ పల్లకి సేవకు దుర్గా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మరియు గణపతి ఉత్సవ విగ్రహాన్ని సొలస గిరిధర్ గాంధీ శ్రీమతి పద్మావతి దంపతులు గ్రామ ప్రజలకు అందించడం జరిగింది ఈ పౌర్ణమి పూజలు కానూరి కృష్ణ శ్రీమతి నాగమణి కానూరు శ్రీనివాసు దంపతులు పంచామృతాలతో అమ్మవారికే అభిషేకాలు ధూప దీప నైవేద్యాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు పిల్లలు పెద్దలు





ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి జలాభిషేకం చేశారు సాయంత్రం మహిళలు అమ్మవారి పల్లకినీ మోసుకుంటూ ఊరేగి%శీ%పు లో భాగంగా యువకులు బాణసంచా పేల్చుతూ డప్పు వాయిద్యాలతో ఘనంగా గ్రామ సేవ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వందలాదిగా గ్రామ యువకులు ఆడపడుచులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కమిటీ వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ మావుళ్ళమ్మ తల్లి వారికి ప్రతి పౌర్ణమికి పూజలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఆ చల్లని తల్లి ఆశీస్సులతో మా గ్రామంలో అందరికీ మంచి జరుగుతుందని ఆలయం లో ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయని దాతలు సహకరిస్తున్నారని వారందరి కుటుంబాలు చల్లగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు .

### బిట్రగుంట - తిరుపతి మెమో రైళ్లను

# ఏర్పాటు చేయండి

**బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నేత షేక్ నూరుద్దీన్**

**బోగోలు అక్టోబర్ 18 సూర్య న్యూస్** సికింద్రాబాద్ గూడూర్ మధ్య నడిచే సింహపురి ఎక్స్ప్రెస్ రైలు వేళలలో మార్పు చేసి నందుకు కృషి చేసిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి



బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కరోనా ముందు నడిచే టువంటి గుంటూరు తిరుపతి రైలును రైల్వే అధికారులు నంద్యాల కడప మీదుగా నడుపుతున్నందున బిట్రగుంట నుండి తిరుపతికి మేము రైలు ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు .బిట్రగుంట నుండి తిరుపతికి రైలు ఏర్పాటు చేస్తే గూడూరు, వెంకటగిరి మరియు కాళహస్తి, తిరుపతికి వెళ్లేందుకు అటు విద్యార్థులకు వ్యాపారస్తులకు ఉద్యోగస్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. బిట్రగుంట– తిరుపతి –బిట్రగుంట ప్యాసింజర్ రైలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే బిట్రగుంటలో ఇంటర్సిటీ మరియు జన శతాబ్ది వంటి ఎక్స్ప్రెస్ ట్రైన్ లకు హాల్టింగ్ కల్పనకు కృషి చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ నేతలు దాసరి సునీల్ ,బత్తుల రవిచంద్ర, ఫ్రాన్సిస్ ఆరోగ్యదాస్, షేక్ అహ్మద్ భాషా, చిట్టేటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ కెవైసీ పెరిటా గ్యాస్ ఏజెన్సీ అక్రమ దందా

**పాడేరు అక్టోబర్ 18 సూర్య న్యూస్** పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లో ఈ కేవైసీ పేరిట దందా జరుగుతుందనీ పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. పి. లక్ష్మి అనే మహిళ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకం దీపావళి నుండి ఉచిత గ్యాస్ పొందేందుకు





ఈకేవైసీ అవసరమై ఉండగా శుక్రవారం గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లి ఈకెవైసి చెద్దమనేసరికి ఈకేవైసీ పేరుతో వంద రూపాయలు ఎంఆర్పి ధర ఉన్న గ్యాస్ పైపును చేతికి ఇచ్చి మా నుండి ఆదనంగా మరొక వంద రూపాయలు కలిపి రెండు వందలు రూపాయలు లబ్ధిదారుల నుండి వసూలు చేస్తున్నారనీ తెలిపింది.గతంలో ఇదే గ్యాస్ ఏజెన్సీలో అక్రమ దందా జరుగుతున్నట్లు అవినీతి ఆరోపణలు వచ్చినా ఇంకా మార్పు రాలేదని అన్నారు.అవినీతి అధికారులను గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులుగా పెట్టడం పలుమార్లు ఫిర్యాదు వచ్చిన ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే అదనుగా దందాలు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు.దీనిని అరికట్టే నాధుడు లేకపోవడం దారుణమని,దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని, సివిల్ సప్లై అధికారులు స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు.

## మానవతావాది,సంస్కరణాభిలాషి జస్టిస్ లక్ష్మణరావు

**రెడ్ క్రాస్ పూర్వ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావుకు ఘనంగా నివాళులు**

**కావలి అక్టోబర్ 18 సూర్య న్యూస్** రెడ్ క్రాస్ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసిన జస్టిస్ అంబటి లక్ష్మణరావుకు శుక్రవారం కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో ఘనంగా నివాళు



లర్పించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, అంబటి లక్ష్మణరావు అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి, పదవీవిరమణ అనంతరం రెడ్ క్రాస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి, పలు నూతన సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. ప్రత్యేకంగా కావలి రెడ్ క్రాస్ కు సహకారం అందించారని అన్నారు.ఎన్నికల నిఘా వేదిక స్థాపించి, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేసారని,జాతీయ రహదారుల ప్రక్కన మద్యం అమ్మకాల నిషేధం కోసం పోరాడారని వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యులు కలికి శ్రీహరి రెడ్డి,హరినారప రెడ్డి, బి యస్ ప్రసాదం, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గజ్జహళ్ళి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం

**హొళగుంద అక్టోబర్ 18 సూర్య న్యూస్** హొళగుంద మండలం గజ్జెహళ్లి గ్రామం నందు పల్లె పండగ కార్యక్రమం నందు ఆలూరు నియోజ వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్



విరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు పల్లె పండుగ లో భాగంగా సీసీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు పల్లెల్లో ఏర్పడిన సమస్యలు తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రంగస్వామి,గజ్జెహళ్లి గ్రామ సర్పంచ్ నాగమ్మ, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ రామలింగ,ఉప సర్పంచ్ అశోక్, అలాగే పిఆర్ ఏఈ యమునప్ప, ఏపీవో భక్త వస్త్యలమ్, ఈసీ సురేష్, ఎంజిఎన్ఆర్జిఎస్ టిఏ శ్రీనివాసులు, ఎస్ఏ రంజాన్,ఎన్డీఏ కూటమి కార్యకర్తలు,సర్పంచ్ తనయుడు గిరిమల్ల,పూజారి రామలింగ, నాగిరెడ్డి,డీలర్ పంపా,దాసరి రామ,రంగప్ప, హై స్కూల్ ఛైర్మన్ కురువ శేషప్ప,ముల్లా నబీరసూల్, రఘు,తాయప్ప,అనిల్ స్వామి,నాగరాజు స్వామి,గాది, పింజరి శేషు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోండి

**గుంతకల్లు అక్టోబర్ 18 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం 2024–25 రబీ సీజన్లో 25 శాతం రాయితీతో పప్పు శనగ విత్తనాన్ని రైతులకు పంపిణీ చేస్తుందని, ప్రతి ఒక్క రైతు



సబ్సిడీ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి స్వాతి తెలిపారు. మండల పరిధిలోని గుంతకల్లు రైతు సేవా కేంద్రం లో మండల వ్యవసాయ అధికారి కె.స్వాతి రాయితీ పప్పుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని తెదేపా నాయకులు మండల ఇన్చార్జి నారాయణస్వామి తదితరులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో రాయితీ పప్పు శనగ విత్తనం అందుబాటులో ఉందని, డబ్బులు చెల్లించిన ప్రతి రైతు విత్తనాన్ని తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భారీ వర్షాలు వస్తాయన్న వాతావరణ శాఖ సూచన మేరకు రైతులు పప్పు శనగ విత్తనానికి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. అదే విధంగా వర్షాలు ఉన్న కారణముగా వర్షాలు తగ్గిన తరువాతే వేరుశనగ పంటను తొలగించుకోవాలని, లేదంటే రైతులు భారీ వర్షాలతో పంట దిగుబడులు నష్టపోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మాధవి ,మండల మాజీ ఎంపీపీ రాహుల్ రామయ్య , జెడ్.పి.టి.కదిరెప్ప వ్యవసాయ సిబ్బంది నాగరాజు, తిరుపాలు, భార్గవ్, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి.ఎస్.కృష్ణారెడ్డి టి .మస్తానప్ప , బండారు. ఆనంద్, కె.మల్లికార్జున, జి . వెంకటేసులు , రామయ్య స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

### అంతర్రాష్ట్ర గొలుసు దొంగను చాకచక్యంగా పట్టుకున్న

# మహబూబాబాద్ సీసీఎస్ పోలీసులు

**దొంగతనాల కేసులలో 20.9 తులాల బంగారు వస్తువులు స్వాధీనం**

**మహబూబాబాద్ అక్టోబర్ 18 సూర్య న్యూస్** మహబూబాబాద్ పట్టణంలో గత కొంత కాలంగా వరుస చైన్ స్నాచింగ్ లు జరుగుతున్నందున ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని జిల్లా ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐపీస్ ఆదేశాల మేరకు చెన్నయ్య ఏ ఎస్పి క్రైమ్స్ పర్యవేక్షణలో మహబూబాబాద్ డీఎస్పి ఎన్.తిరుపతిరావు ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ మరియు సీసీఎస్ పోలీసులు 4 బృందాలుగా ఏర్పడి శుక్రవారం ఉదయం 6 గంటలకు వాహనాలు తనిఖీ నిర్వహించారు. మహబూబాబాద్ ఇల్లందు రోడ్ ఆర్తి గార్డెన్ దగ్గరలో ఒక వ్యక్తి అనుమానస్పదంగా బయ్యారం వైపు నుండి మహబూబాబాద్ వైపు కు హీరో స్పెండర్ బైకు పై వస్తూ పోలీసు వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి అతనిని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆంగోతు విక్రమ్ %బా/శీ% ఏసు, వయస్సు 31 సంవత్సరాలు, అతను డ్రిల్లింగ్ మిషన్ వర్క్ చేస్తూ రామాలయం ఎదురుగా బయ్యారం నివసిస్తున్నట్టు తెలిపారు.వివరాల్లోకి వెళితే ఆంగోతు విక్రమ్ తన తల్లిదండ్రులతో కలిసి 2013 వరకు ఖమ్మం లో ఉండేవాడు.ఆ తర్వాత విక్రం తల్లి దండ్రులు గార్ల బయ్యారం కు షిఫ్ట్ అయ్యారు, దాంతో విక్రం కిరాయి ఇంట్లో ఉంటూ డిగ్రీ చదువుతున్న సమయంలో సెల్ ఫోన్ లో ఆన్ లైన్ బెట్టింగ్ ఆడటం అలవాటు అయి డబ్బులు పోగొట్టుకొని అప్పులైనాడు, తిరిగి డబ్బులు ఎలా సంపాదించాలని సెల్ ఫోన్,ఫేస్ బుక్ లో చైన్ స్నాచింగ్ సిన్లు చాలాసార్లు చూసి, తను కూడా అలాగే చైన్ స్నాచింగ్ లు చేసి డబ్బులు





సంపాదించి, అప్పులు తీర్చి తిరిగి ఆన్ లైన్ బెట్టింగ్ లు ఆడుతూ జల్సాలు చేస్తూ బ్రతుకుదాం అని ప్లాన్ చేసుకొని గత సంవత్సరం నుండి తన తండ్రి యొక్క హీరో స్పెండర్ ప్లస్ బైక్ పై ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లాల ఏరియాలో తిరుగుతూ ఒంటరిగా వెళ్లే మహిళల మెడలలో ఉన్న బంగారు వస్తువులను లాక్కొని దొంగతనాలు చేసినాడు.గొలుసు దొంగతనాలకు వెళ్లేటప్పుడు ఎవరు గుర్తుపట్టకుండా తమ బైక్ యొక్క నెంబర్ ప్లేట్ ను తొలగించి ముఖానికి మాస్క్ ధరించి చైన్ స్నాచింగ్ లు చేశాడు. పోలీసులు అతని నుండి 22.4 తులాల బంగారు వస్తువులు,హీరో స్పెండర్ ప్లస్ బైక్,ఒప్పో స్మార్ట్ ఫోన్ ఒకటి,మణప్పురం గోల్డ్ లోన్ నందు తాకట్టు లో ఉన్న బంగారు వస్తువులు 33 గ్రా, ఇతనిపై సస్పెక్ట్ షీట్ మరియు పీడీ యాక్ట్ కూడా పెట్టి నిఘా పెంచడం జరుగుతుంది.కావున ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ ఏరియాలలో అనుమానాస్పదంగా తిరిగినట్లయితే వెంటనే డయల్100 కి దయల్ చేసి తెలపాలన్నారు.ఈ కేసులో విశ్వసనీయ సమాచారం సేకరించి నేరస్తులను పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ పి ,దేవేందర్, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ హతీరం నాయక్, ,సీసీఎస్ ఎస్ఐ ఎస్ కే తహర్ బాబా, ఎస్ఐ బి. విజయ్ కుమార్ సిబ్బంది పీసీ లు. నరేష్, బాలు.చల్ల.మధుసూధన్ రెడ్డి లను శ్రీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అభినందించినారు.

సూర్య

శనివారం 19 అక్టోబర్, 2024

## ప్రజల ఇబ్బందులు గమనించి పరిష్కరించండి

**ఎంపీడీవో తోజోష్ణ**

**పామిడి అక్టోబర్ 18 సూర్య న్యూస్** మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామం నందు ఏమైనా సమస్యలు అంటే పరిష్కరించేందుకే సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. అనంతరం పని అధికారులు మాట్లాడుతూ గ్రామాల లో ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే ఆ గ్రామ అధికారి గాని సర్పంచ్ గాని గ్రామంలో ఎక్కడైనా వీధిలైట్లు పనిచేయకపోయినా మురుగునీరు రోడ్లపై ఉన్న ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేందుకే నిర్వహించాము. ఏది ఏమైనా గ్రామాలు అభివృద్ధి జరగాలంటే ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు జరిగి ఉంటే ఈ సమావేశం ఏ సమస్య పరిష్కారం చేయాలన్నా ప్రతి ఒక్క అధికారి ఈ సమావేశానికి వస్తున్నందున వచ్చే సర్వసభ్య సమావేశానికి వెల్ల అన్ని పరిష్కరించే పలు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీధర్ మూర్తి ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి అగ్రికల్చర్ అధికారి లీనా ఏఈ మధుసూదన్ మజ్జిగ రాజశేఖర్ కాయల మహేష్ మరియు సర్పంచులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## ఉన్నతాధికారులకు కుచ్చుటోపి

**ప్లానింగ్ సెక్రటరీ వినీత్ కిరికిరి**


**విజయవాడ అక్టోబర్ 18 సూర్య న్యూస్** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్లో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతూ ఉంది, స్థానిక వైకాపా నాయకులతో చేతులు కలిపి అక్రమ నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్లానింగ్ సెక్రటరీ వినీత్ ఉన్నతాధికారులకు తెలియ కుండా ప్లానింగ్ సెక్రటరీ వినీత్, కిరికిరిలు చేశాడని అక్రమ నిర్మాణా దారులతో చేతులు కలిపి లక్షలాది రూపాయలు దండుకొని వాటర్ ట్యాంకులు పేరుతో పెంట్ హౌస్ నిర్మించుకోమని అందుకుగాను నాకు భారీగా ముట్ట చెబితే నోటీసులు ఇవ్వకుండా, టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలియకుండా నేను మేనేజ్ చేసుకుంటానని అక్రమ నిర్మాణాలు దారులతో చేతులు కలిపినట్లు ఈ ప్రాంతంలో ప్రచారం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా భవానిపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ అన్నా క్యాంటీన్ పక్క, రాగమయి బార్ పక్కనగల ఓ నిర్మాణాలకి ఇంటి నిర్మాణం పేరుతో ప్లాన్ తీసుకొని కమర్షియల్ గా షాపులు నిర్మాణం చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణాలకి పైన పెంట్ హౌస్ లు కూడా వేశారు. ఇదంతా ప్లానింగ్ సెక్రటరీ వినీత్ అక్రమ నిర్మాణా దారులతో చేతులు కలిపి వేయించారని, అక్రమ నిర్మాణా నిర్మాణాదారుడుని ప్రశ్నిస్తే మేము ముందుగానే ప్లానింగ్ సెక్రటరీ తో మాట్లాడుకున్నామని ఆయన అడిగినంత డబ్బులు ఇచ్చామని వాళ్లు వాపోతున్న పరిస్థితి ఇక్కడ కనబడుతోంది. అక్రమ సంపాదన ధ్యేయంగా ప్లానింగ్ సెక్రటరీ వినీత్ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఇప్పటికైనా ప్లానింగ్ సెక్రెటరీ వినీత్ పై చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఐరన్ యార్డులో ప్లానింగ్ సెక్రటరీ వినీత్ కిరికిరితో కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి రేపటి సూర్య వెలుగు దినపత్రికలో



## విద్యార్థులకు మెనూను రుచిగా వంటలు వంటి వడ్డించాలి..!

**డీఈవో వాసుదేవరావు**

**గోపాలపురం అక్టోబర్ 18 సూర్య న్యూస్** విద్యార్థులకు రుచిగా వంటలు వండి వడ్డించాలని మిడ్ డే మీల్స్ వర్కర్స్ కు డి ఈ ఓ వాసుదేవరావు సూచించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ వాసుదేవరావు మాట్లాడుతూ విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కష్టపడి పని చేయాలని సూచించారు. విద్యార్థులకు ఉత్తీర్ణతా శాతం 100% సాధించే విధంగా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే పౌష్టికాహారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మెనూ ప్రకారం రుచిగా వంటలు వండి పెట్టాలని సూచించారు. విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజన పథకం వంటశాలకు వెళ్లి వంటలను పరిశీలించి పరిశుభ్రంగా పిల్లలకు వండి పెట్టాలని మిడ్ డే మీల్స్ వర్కర్స్ కు సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు విద్యాబోధన చేసిన తీరును, డీఈవో వాసుదేవరావు ఒక విద్యార్థిలా కూర్చుని పరిశీలించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ బైపాస్ రోడ్డుని ఆనుకొని ఉండడంతో స్కూలు వదిలిపెట్టే టైములోనూ నడుచుకుంటూ వెళుతున్న విద్యార్థులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన డీఈవో. పలు రికార్డులు పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు.



### విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో 8114 కోట్ల రూపాయల

## ప్రజలపై భారం మోపొద్దు : సిపీఎం

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 18 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలంలో విద్యుత్ శాఖ ట్రూ ఆఫ్ చార్జీలతో 8114 కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపొద్దు అంటూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యుడు బి రాము మాట్లాడుతూ నూతన ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం 2022-23 సంవత్సరంలో వాడుకున్న విద్యుత్ కి ఇప్పుడు అదనంగా బిల్లులు కట్టాలని ట్రూఅప్ పేరుతో 8114 కోట్ల రూపాయలను వసూలు చేయాలని ప్రభుత్వ నిర్ణయించింది. ప్రతిపక్షంలో ఉండగా రూపాయి కూడా పెంచమని చెప్పి ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందని ఇది సరైన పద్ధతి కాదని గత ఎన్నికల్లో విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చారాని కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచడం సరైన పద్ధతి కాదన హామీని అమలుపరచాలని పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించి పేద మధ్యతరగతి పారిశ్రమలకు ప్రజలందరికీ కూడా భారాన్ని తగ్గించాలని చెప్పి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కే.కొండయ్య నాయకులు గంగుల వెంకటేశ్వర్లు కొరపాటి వెంకటేశ్వర్లు, భూతపల్లి బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ ను వెంటనే మార్చాలి

**గోరంట్ల అక్టోబర్ 18 సూర్య న్యూస్** మండలంలోని ఎముకల గుట్లపల్లి రహదారిలో గల జగనన్న కాలనీకి ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంటనే మార్చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీలో ఇప్పటికే మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మానాలను పూర్తిచేసి కొంతమంది లబ్ధిదారులు కాపురాలు ఉంటుండగా మరికొంతమంది లబ్ధిదారులు అక్కడికి వెళ్లలేక ఇప్పటికీ బాడుగఇళ్ళలోనే కాలం గడుపుతున్న పరిస్థితి ఏర్పడింది, అయితే గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు కాలనీకి ఆనుకొని డంపింగ్ యార్డ్ ని ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలోని చెత్తాచెదారాన్ని అక్కడికే తరలిస్తున్నారు. అలాగే చికెన్ మటన్ వ్యాపారులు కూడా వెలువడే వ్యర్థాలను అక్కడే పడేస్తుండడంతో పాటు చెత్తాచెదారానికి నిప్పు పెడుతుండడంతో ఆ పొగనుపించలేక గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నామని ఇళ్ల



నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ లేఅవుట్ నందు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుల బృందం కమిటీ సభ్యులు స్వర్ణలత అధ్యక్షతన పరిశీలించారు, కాలనీ లోని లబ్ధిదారులు పరిశీలన బృందానికి అనేక విషయాలు సమస్యలు తెలిపారు. ఈ సమస్యలను ఎంపీడీవో పి.ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులకు ఆదేశించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, లబ్ధిదారులు, ఇనాయ తుల్లా షామీర్, జహీర్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలూరు నియోజకవర్గ

## సమస్యలను పరిష్కరించండి

**రాష్ట్ర అధ్యక్షులు పల్ల రామయ్యకు తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ వినతి**

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 18 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర తెదేపా అధ్యక్షులు పల్ల రామయ్యకు, జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన రాష్ట్ర అధ్యక్షులు రామయ్య ను కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా రైతులు ప్రజలు ఎదురుచూస్తున్న నగరడోన వేదవతి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని సూచించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల సమస్యలను ,రహదారుల నిర్మాణాలు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు తరతకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ రోడ్ల దుస్థితి మారేనా..?



**చిలమత్తూరు రూరల్ అక్టోబర్ 18 సూర్య న్యూస్** మండల పరిధిలోని చిలమత్తూరు నుండి వీరాపురం పంచాయతీ హుస్సేన్ పురం రొడ్డుమార్గం గుంతల మయంగా ఉన్న ఇక్కడ ఉన్నటువంటి మండల అధికారులు ఎవరూ కూడా పట్టించుకున్న పాపాన పోలేదు రోడ్ల మధ్యలో గుంతల గుంతలుగా ఉండడంవల్ల ఎంతోమంది గుంతలో పడి ప్రమాదాలకు గురవు తున్నారు. ఇది ఇలా ఉన్న మండలం లోని పై అధికారులు వీటిపై దృష్టి పెట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. కూటమి సర్కారు వచ్చినప్పటి నుంచి రోడ్లు బాగుకోసం కృషి చేస్తుందని నమ్మకంతో జనం ఉన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి అక్టోబర్ 18 సూర్య న్యూస్** మండలం, లోని కమలపాడు రోడ్డు,లొగల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఇమామ్ అహ్మద్, భార్య రోస్నీ తన



పుట్టినరోజు శుభ సందర్భముగా ఆశ్రమంలోని వారికి మంచి విందు ఏర్పాటు చేశారు. వారి కుమారులు సాబీర్ పియా, వొయాజ్ ముఫారి మామయ్య అమీర్ భాష, అత్తయ్య జైనుబి,బావ షమీర్ అహ్మద్, మరదలు హీనా బేగం కుటుంబమంతా కలిసి ఆశ్రమానికి అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

### రాజమండ్రి స్టేడియం రోడ్డు పై ఉన్న

## ఆక్రమణలను తొలిగింపు చర్యలు

**రాజమహేంద్రవరం అక్టోబర్ 18 సూర్య న్యూస్** నగరంలో పలు రోడ్డు పై ఉన్న ఆక్రమణలను రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం తొలిగిస్తుంది. శుక్రవారం స్టేడియం రోడ్డు పై ఉన్న ఆక్రమణలను తొలిగింపు చర్యలను చేపట్టింది. రోడ్డు మార్జిన్ దాటి ఉన్న వ్యాపార ఫ్లెక్సీలు, డ్రైన్ పై కట్టిన స్లాబులు, షాప్ బోర్డులు, వ్యాపారాలు నియమాలకు విరుద్ధంగా కట్టిన కట్టడాలను తొలిగిస్తున్నారు.



## రోగాలకు దూరంగా ఉండాలి

**దోమల వ్యాప్తిని అరికట్టాలి...జిల్లా డెమో అధికారి కిరణ్ కుమార్**

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 18 సూర్య న్యూస్** వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే రోగాలకు దూరం గా ఉండ వచ్చునని భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హేమంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉలసలవారిపల్లె లో కుష్టు, డెంగీ, మలేరియా వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాలల్లో నీటి నిల్వలు ఉన్నట్లయితే దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. దోమ కాటు వలన మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. జ్వరము, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, కంటి లోపల నొప్పి, ఒంటి పై దద్దుర్లు వంటి లక్షణాలు ఉంటే డెంగీ వ్యాధి గా భావించాలని ప్రారంభం లోనే వ్యాధి ని గుర్తిస్తే తగిన చికిత్స ఉంటుందని ఆలస్యం చేసినట్లయితే ప్రాణాపాయం అన్నారు. దోమలు పుట్టకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అనగా పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, అలాగే దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం, వేపాకు పొగ వేసుకోవడం కిటికీ లకు మెష్ లు బిగించు కోవడం వంటివి చేయాలన్నారు. కుష్టు వ్యాధి వంశ పారంపర్యంగా వచ్చే వ్యాధి కాదని ఈ వ్యాధి తో బాధపడే వ్యక్తి దగ్గినపుడు గాలిలో క్రిములు వెదజల్లబడతాయని ఆరోగ్య వంతులు ఈ కలుషిత గాలి ని పీల్చిన్నట్లైతే వారికి వ్యాధి సోకే ప్రమాదమున్నదని తెలిపారు. శరీరం పై స్పర్శ లేని మచ్చలు, లావు గా మారిన నొప్పి తో కూడిన నరాలు, చెవి తమ్మిలు మందం గా మారి ఉండడం మొదలైన లక్షణాలు ఉన్నట్లయితే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు.



### దేవిచౌక్ లో కనక దుర్గమ్మ వారి

## తీర్థ ప్రసాదాలు పంపిణి

**విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో**

**తూర్పుగోదావరి అక్టోబర్ 18 సూర్య న్యూస్** ప్రతి శుక్రవారం స్థానిక దేవి చౌక్ శ్రీ కనక దుర్గమ్మ వారి ఆలయంలో 50 కేజీల పులిహోర, డ్రైవర్ కాలనీ శ్రీ కనక దుర్గ అమ్మ వారి ఆలయం, అలాగే గాదేలపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ కనక దుర్గమ్మ అమ్మ వారి ఆలయం, మరియు దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో పులిహోర ప్రసాదాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, అనంతరం భక్తులకు వితరణ చేస్తున్నట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఆయా గ్రామాల భక్తులందరూ అమ్మవారి తీర్థ ప్రసాదాలు తప్పకుండా స్వీకరించాలని కంబాల శ్రీనివాసరావు కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో వారం వారం ఈ కార్యక్రమాలు జరుపుతూనే ఉంటానని వెల్లడించారు.



### మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం...

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ధాన్యం కొనుగోలు పై అన్ని చర్యలు సిద్ధం....ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 18 సూర్య న్యూస్** మిర్యాలగూడ అవంతిపురం మార్కెట్ యార్డ్ నందు నూతన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికే అన్ని రకాల చర్యలు తీసుకున్నాం అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎవ్వరూ కూడా అస్యత ప్రచారాలు నమ్మవద్దు అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ప్రకారం ధాన్యం తీసుకువచ్చి ప్రతీ రైతు మద్దతు ధర పొందవచ్చు అన్నారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ అందిస్తాం. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుంది అన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదు ప్రతిఒక్క రైతుకు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ



ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కాల్ సెంటర్ ను ఏర్పాటు చేశాం. ధాన్యం కొనుగులు పై సీఎం, మంత్రులు నిత్యం సమీక్ష చేస్తున్నారు. చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు జిల్లాలో ధాన్యం కొనుగోలు కోసం 156 కేంద్రాలను ఏర్పాటు చేశాం. అవసరం అనుకుంటే మరికొన్ని




కేంద్రాలను ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

స్వయంగా తాను చిత్రించిన అమ్మవారి చిత్రపటాన్ని దుర్గ గుడికి బహుకరించిన

## శ్రీకాకుళం యువ కళాకారుడు ప్రసాద్

విజయవాడ అక్టోబర్ 18 సూర్య న్యూస్ స్వయంగా తన చేతుల మీదుగా చిత్రించిన దుర్గమ్మ వారి చిత్రపటాన్ని ఇంద్రకీలాద్రిపై వేంచేసిన అమ్మవారి ఆలయానికి శుక్రవారం



శ్రీకాకుళం చెందిన యువ కళాకారుడు దాకోజు లాల్ ప్రసాద్ బహూకరించారు. శ్రీకాకుళానికి చెందిన యువ కళాకారుడు దాకో జు లాల్ ప్రసాద్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి దీక్షను చేపట్టి ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారి చిత్రాన్ని తన చేతులు మీదుగా చిత్రించారు. దసరాల్లో అమ్మవారి భవాని దీక్షలు చేపట్టి విరమణ అనంతరం శుక్రవారం దుర్గ గుడి అధికారులకు అమ్మవారి చిత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దుర్గగుడి అధికారులు అమ్మవారి చిత్రాన్ని చిత్రించిన యువ కళాకారుడు లాల్ ప్రసాదను అభినందించారు .అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేసి శేష వస్త్రం ప్రసాదాలు అందజేశారు.

గాంధీ సెంటర్ లో మహాత్మాగాంధీ కి

## మద్యం షాపులతో స్వాగతం

ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 18 సూర్య న్యూస్ ఎన్టీఆర్ జిల్లా నందిగామ టౌన్ పరిధిలో మద్యం షాపులు ఒకే దగ్గరగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్య తో ప్రజలకు ఇబ్బందులు



తప్పవు అని అర్థం అవుతుంది. నందిగామ మున్సిపాలిటీ పరిధిలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం భారత టాకీస్ సెంటర్ నుండి గాంధీ సెంటర్ వరకు ఇట్లాంటి సెంటర్ లో ఎదురెదురుగా రెండు షాపులు భారతదేశం గర్వించదగ్గ మహానీయుడు గాంధీ అట్లాంటి గాంధీ వెనుక నే మరో మద్యం దుకాణం ఇదేనా గాంధీ కి ఇచ్చే గౌరవం..?మరీ ముఖ్యంగా సాయంత్రం స్కూల్ వదిలే సమయంలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఈ మద్యం షాపుల వలన ట్రాఫిక్ ప్రమాదకరిగా తయారైయే పరిస్థితి ఉంది. నందిగామ ట్రాఫిక్ పోలీసులకు చాలెంజ్ గా మారిన ట్రాఫిక్ సమస్య కనుక తక్షణమే నందిగామ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవకుండా చూడవలసినదిగా నందిగామ మున్సిపాలిటీ మరియు మండల ప్రజలు కోరుతున్నారు.

నూతన ఎస్ ఐ గా బాధ్యతలు

## స్వీకరించిన ఆంజనేయులు



పెద్దవడుగురు అక్టోబర్ 18 సూర్య న్యూస్ కంబదూరు పీఎస్ నుండి బదిలీపై వచ్చి మండల పరిధిలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నై ఆంజనేయులు మాట్లాడుతూ శాంతి భద్రతలకి విఘతం కల్గించే సంఘ విద్రోహక శక్తుల పై ఉక్కు పాదం మోపడం జరుగుతుంది. పేకాట ఆడే వారి పై కఠిన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తామని పల్లెల్లో ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండా సామరస్యంగా మెలగాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. పలువురు ప్రముఖులు నూతన ఎస్సై వచ్చిన సందర్భంగా అభినందించగా పోలీస్ సిబ్బంది స్వాగతం పలకడం జరిగింది.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు



జగ్గయ్యపేట అక్టోబర్ 18 సూర్య న్యూస్ పట్టణంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు,సిబ్బందితో కలిసి శుక్రవారం వాహనాలు తనిఖీ చేశారు.సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ మరియు వెహికల్ పత్రాలను అన్నిటిని కలిగిఉండాలని,అనుమతి లేని సైలెన్సర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని ట్రాఫిక్ ఎస్సై వాహనదారులకు తెలియజేసారు.

## ఎమ్మెల్యే ఆదేశాలు...రంగంలో దిగిన కమిషనర్

వేగవంతంగా రోడ్డు ఆక్రమణలు తొలగింపు

కావలి అక్టోబర్ 18 సూర్య న్యూస్ కావలిలో ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అడుగులు వేస్తున్నారు.అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే



ఆయన ప్రజా సమస్యలు తీరేలా పనిచేస్తున్నారు.రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపారస్తుల షాపులు రోడ్డు మీదికి జరిపి ఆక్రమించుకోవడంతో వాహనాల రాకపోకలకు, వాహనాల పార్కింగ్ చేసుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలను చేపట్టారు.నమస్కార్ హోటల్ నుండి ఆక్రమణలు తొలగింపులు పనులను ప్రారంభించారు.ఈ ఆక్రమణలు తొలగింపు చేపట్టడం శుభ పరిణామం అని ,ప్రజలు శభాష్ ఎమ్మెల్యే అని సంతోషం వ్యక్తం చేశారు.

## పిడుగుపాటుకు ఇంటి పైకప్పు ధ్వంసం

మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 18 సూర్య న్యూస్ మిర్యాలగూడ పట్టణ శాంతినగర్ కాలనీలోని బొల్ల లక్ష్మీనారాయణ ఇంటిపై పిడుగుపాటుకి ఇల్లు ధ్వంసం



అయ్యింది.జనవాసాల మధ్య పిడుగుపాటు పడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.సమయానికి పిడుగుపాటు పడిన ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రాణహాని తప్పిందని పిడుగు దాటికి కంపించిన పరిసరాలు చూసి స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# మునగ సాగుతో ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 18 సూర్య న్యూస్ జిల్లాలోని నర్సరీలు, మొరింగా ప్లాంటేషన్, అజోల్ల పెంపకం, కెనాల్ బండ్ ప్లాంటేషన్,వేపల పెంపకం,పుట్టగొడుగుల పెంపకం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన లతో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీ వోలు, ఏపీవోలు, ఏపిఎంలు మరియు ఈజీఎస్ లతో ఐ డి ఓ సి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మన జిల్లాలో లోని రైతులు వరి, పత్తి మరియు మొక్కజొన్న పంటలు పండించడానికి ఆరుగాలం శ్రమించి సాగు చేస్తే ఎకరానికి 20000 నుండి 30000 వరకు మాత్రమే లభిస్తుందన్నారు. రైతుకుఅధిక లాభం పొందేలా మనం ఉపాధి హామీ పథకం ద్వారా చేయవచ్చని తెలిపారు. మునగ సాగు ఎందుకు చేయాలో రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఎండాకాలంలో పొలాలు ఖాళీగా ఉంటాయని ఇప్పుడు వచ్చిన పంట డబ్బులు నుంచి కేవలం 10000 రూపాయలు పెట్టుబడి ద్వారా అంటే 2000 రూపాయలు విత్తనాలు, 2000 రూపాయలు ప్లాస్టిక్ బ్యాగులకు ఇంకా మట్టి ఎరువులకు తదితర ఖర్చులకు ఈ పెట్టుబడే డబ్బులు కూడా రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా మొక్క పెట్టబడి కింద ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఎండాకాలంలో రైతులు పొలంలో ఖాళీగా ఉంచకుండా మునగ సాగు చేయాలని, దాని ద్వారా అధిక ఆదాయం పొందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మునగ సాగు లో మునగ ఆకు పొడికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, ప్రస్తుతం మార్కెట్లో మునగాకు పొడి ధర కేజీ వెయ్యి రూపాయలు గా ఉందని చెప్పారు.అదేవిధంగా,ఒకవేళ కాయలు పెద్దవిగా అయ్యి ఎండిపోయినప్పటికీ, ఆ గింజ ద్వారా వచ్చే నూనెకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉందని ప్రస్తుతం మార్కెట్లో లీటర్



మునగ నూనె ధర 3000 గా ఉందని, ఏ విధంగా చూసినప్పటికీ మునగ సాగు లాభదాయకమని అన్నారు. కేవలం 10000 రూపాయల పెట్టుబడితో 90 వేల నికర ఆదాయం, మళ్లీపెట్టుబడి 10000 ఉపాధి హామీ పథకం కిందతిరిగి వస్తుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతలో జిల్లాలో పదివేల ఎకరాలు మునగ సాగు జనవరిలో చేపట్టే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ నెలాఖరు కల్లా మొదటి విడత సాగులో కు రైతులకు సంబంధించిన వివరాలు, రైతు పేరు, చిరునామా, రైతుకు ఎన్ని ఎకరాలు ఉంది, మునగ సాగుకు అంగీకరించారు, నీటి లభ్యత, బోరు ఉందా లేదా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. తదుపరి రైతుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు వివరాలు ఒకవేళ రైతుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు లేనట్లయితే కార్డ్ ఇప్పించాలి అని తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న పత్తి వరి ఆయిల్ ఫామ్ సాగు లో కేవలం మూడు శాతం మునగ సాగు చేసే లా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గుండాల ఇల్లందులో మొక్కజొన్న,పత్తి మొత్తం 32 వేల ఎకరాల్లో సాగు జరుగుతుంది అని దీనిలో 1400 ఎకరాల్లో మునగ సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతులు మునగ సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. మునగ సాగు ఎలా చేయాలి, ఏం ఎరువులు వాడాలి దానిలో వచ్చే లాభాలు గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు అందజేస్తామని తెలిపారు.మునగ సాగు చేసే ప్రతి రైతు గట్టు పైన వెదురు మొక్కలు పెంపకం చేపట్టాలన్నారు.మూడు సంవత్సరాల కంటే తక్కువ ఉన్న ఆయిల్ ఫామ్ తోటల్లో అంతర పంటగా మునగ సాగు తప్పనిసరి అని అన్నారు. జిల్లాలో ఇరిగేషన్ శాఖ పరిధిలో చాలా ఎకరాల ఖాళీ ప్రదేశాలు ఉన్నాయని, ఆ ప్రదేశాలను వెదురు మొక్కలతో నింపాలని ఆదేశించారు.జిల్లాలోని కాలువలకు ఇరువైపుల జామాయిల్,వెదురు,సుబాబులు మొక్కలు నాటాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో పుట్టగొడుగులపెంపకం, వేపల పెంపకం అధిక సంఖ్యలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అజోల్ల సాగు నీటి లభ్యత పై ఆధారపడి ఉంటుందని, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, నీటి లభ్యత ఉంటే అజోల్ల సాగు చేపట్టాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అదనపు డిఆర్డీఓ ఎస్ రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఇండస్ట్రీస్ మేనేజర్ వృద్ధి, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ నగర్ లో పోలీసుల ఆధ్వర్యంలో

## కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 18 సూర్య న్యూస్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ సూచనలతో ఈరోజు బుర్గంపాడు







పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్ లో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా గాంధీ నగర్ లోని ప్రతి ఇంటిని సోదా చేసి ప్రతి ఒక్కరి వివరాలను అడిగి నమోదు చేసుకోవడం జరిగింది.మొత్తం 210 ఇండ్లను సోదా చేయగా సరైన పత్రాలు లేని 23 ద్విచక్ర వాహనాలు,03 ఆటోలు మరియు ఒక కారును స్వాదీనం చేసుకోవడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమా నాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందించి బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ వినయ్ కుమార్ బూర్గంపాడు ఎస్ఐ రాజేష్, పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్,కొత్తగూడెం వన్ టౌన్ ఎస్ఐ విజయ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది 70 మంది పాల్గొన్నారు

## అప్పుల బాధ తాళలేక యువకుడు ఉరి వేసుకుని మృతి

తూర్పుగోదావరి అక్టోబర్ 18 సూర్య న్యూస్: అప్పుల బాధ తాళలేక ఇంటిలో ఉరివేసుకుని, షేక్ షకీర్ (29) యువకుడు, మృతి చెందినట్లు ఎస్సై కె సతీష్ కుమార్



తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.మండలం, గోపాలపురం గ్రామంలో బిసి కాలనీ, వాసులు సుమారు 2 నెలల క్రిందట ఒక లారీ ని ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేసినట్లు, దీని ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు గురువారం సాయంత్రం 4 గంటలు సమయంలో ఇంటి బెడ్ రూమ్ లో లాక్ చేసి పడుకున్నట్లు, షకీర్ భార్య షేక్ ముబీనా సాయంత్రం 6.10 గంటలకు డోర్ కొట్టినా తీయకపోవడంతో అంతట ఇంటి కిటికీ నుండి చూడగా బర్త ఇంటిలో చీర తో ఉరి వేసికున్నట్లు చూసి చుట్టూ ప్రక్కల వారు బర్త ని గోపాలపురం గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకురాగా డ్యూటీ డాక్టర్ పరీక్షించి మరణించాడు అని తెలిపారు. షేక్ ముబీనా ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోపాలపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే సుధీర్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మిగనూరు లో రిలయన్స్ 'స్మార్ట్ బజార్' ప్రారంభం

ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 18 సూర్య న్యూస్ రిలయన్స్ రిటైల్‌కు చెందిన పెద్ద సూపర్‌మార్కెట్ ' స్మార్ట్ బజార్' ఎమ్మిగనూరు లో కొత్త స్టోర్‌ను ప్రారంభం ఎమ్మిగనూరు



పట్టణంలో పెద్ద పార్కు రోడ్డు మోర్ పక్కన రిలయన్స్ స్మార్ట్ బజార్ వైసీపీ నాయకులు రుద్ర గౌడ్ చేతులు మీదగా ప్రారంభించారు. విశాలమైన షాపింగ్ స్థలంతో నిర్మించబడిన స్మార్ట్ బజార్ వినియోగదారులకు పెద్ద పొదుపు మరియు మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. ఇది వినియోగదారులకు నిత్యావసర వస్తువులైన కిరాణా, పాల ఉత్పత్తులు, పండ్లు మరియు కూరగాయలు, గృహోపకరణాలు, కిచెన్‌వేర్, పాదరక్షలు, దుస్తులు మరియు వినియోగదారు ఎలక్ట్రానిక్స్ వంటి ప్రత్యేక వస్తువులు మరియు యుటిలిటీల వరకు అనేక రకాల ఉత్పత్తులను అందిస్తుంది. ఇది వినియోగదారులకు %వీశా*%పై 5% వరకు తగ్గింపు మరియు ప్రత్యేక కాలానుగుణ ఆఫర్‌లతో గొప్ప పొదుపు అవకాశాలను అందిస్తుంది.రిలయన్స్ రిటైల్, దాని వివిధ కిరాణా ఫార్మాట్‌లతో, ధరల శ్రేణిలో ప్రతి రోజు నుండి ప్రత్యేక సందర్భాలలో తన వినియోగదారుల అవసరాలను తీర్చడం కొనసాగిస్తుంది. కస్టమర్‌పై గరిష్ట దృష్టితో, 'స్మార్ట్ బజార్' దాని విస్తృత శ్రేణి ఆఫర్‌లు మరియు వినియోగదారునికి భౌతిక సామీప్యతతో లార్జ్ ఫార్మాట్ సూపర్‌మార్కెట్ కేటగిరీలో క్లాస్‌లో అత్యుత్తమ షాపింగ్ అనుభవాన్ని అందిస్తూనే ఉందని తెలిపారు.

నంగనూరు పల్లె గ్రామంలో

## 12 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం


ప్రొద్దుటూరు అక్టోబర్ 18 సూర్య న్యూస్ స్థానిక టిడిపి నంగనూరు పల్లె గ్రామ కన్వీనర్ మేకల సుబ్బరామయ్య శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నంగనూరు పల్లె



గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే సిమెంటు రోడ్డు నిర్మాణానికి టిడిపి నేతలు, అధికారులు కలిసి భూమి పూజ చేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా పనులు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు తెలిసేలాగా పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు.పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రొద్దుటూరు మాజీ కౌన్సిలర్ తాటి శ్రీనివాసులు,చిన్న గుర్రప్ప, నాగేష్, డీలర్ గుర్రప్ప, శావలి గంగయ్య, చాపాటి పెద్ద పుల్లన్న, చిన్న ఓబులేసు, సినిమ్రటి, కాంట్రాక్టర్ నాగేష్, పంచాయతీ రాజ్ ఏఈఈ గణేష్, ఏపిఓ మహేశ్వర రెడ్డి, సైట్ ఇంజనీర్ సురేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిషోర్, పంచాయతీ కార్యదర్శి సూర్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో కెరీర్ మార్గ దర్శకం కీలక పాత్ర : ఐటిడి ఏపిఓవి అభిషేక్

పాడేరు అక్టోబర్ 18 సూర్య న్యూస్ విద్యార్థి దశలో కెరీర్ మార్గ దర్శకం (కెరీర్ గైడెన్స్) కీలక పాత్ర పోషిస్తుందని ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్ పేర్కొన్నారు. విద్యార్థులు కెరీర్ గైడెన్సై అవగాహన పెంచుకోవాలని సూచించారు. గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో సూపర్ 50 పేరిట పది విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానాన్ని శుక్రవారం పరిశీలించారు. గత ఏడాది పదిలో సాధించిన ఉత్తమ మార్కులను ఈ ఏడాది విద్యార్థులు అధిగ మించాలని సూచించారు. విద్యా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. పది తరువాత తీసుకోవలసిన ఇంటర్మీడియట్ గ్రూపులు, ఇంటర్ తరువాత చదవ వలసిన డిగ్రీలపై అవగాహన కల్పించారు.ప్రతి విద్యార్థి కనీసం డిగ్రీ వరకు చదువుకోవాలని అన్నారు. ఇంటర్మీడియట్లో యం.పి.సి. గ్రూపులో చేరితే ఇంజనీరింగ్ చదవడానికి అవకాశం ఉంటుందన్నారు. బైపిసి గ్రూపులో



జాయిన్ అయితే నైన్సు, వైద్య విద్య, నర్సింగ్, ఫార్మశీ వంటి కోర్సులు చదువుకుంటే వైద్య రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ లో చేరితే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అగ్రికల్చర్, ఉద్యాన వన, పశు సంవర్ధక కోర్సులలో చేరితే ఉన్నత మైన ఉద్యోగాలు పొందవచ్చున్నారు. పది తరువాత పాలిటెక్నిక్, ఐటి ఐ వంటి సాంకేతిక కోర్సులు చదివితే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న గ్రూపులలో చేరి ఉన్నతంగా చదువుకోవాలని అన్నారు.యూపి ఎస్సీ, ఎస్ ఎస్ సి, ఎపిపి ఎస్సీ పోటీ పరీక్షల గురించి వివరించారు. విద్యార్థుల ఆరోగ్యయంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు ఎల్ రజని పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## కేంద్ర మంత్రి కి ఘన స్వాగతం పలికిన జిఎం శేఖర్



**గోరంట్ల అక్టోబర్ 18 సూర్య న్యూస్** పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా మహా సమాధి దర్శనం కోసం శుక్రవారం పుట్టపర్తి లోని శాంతిభవులకు చేరుకున్న కేంద్ర సమాచార పార్లమెంటరీ వ్యవహా రాల శాఖ మంత్రి డాక్టర్ ఎం మురుగన్ కు శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.అలాగే ఈ కార్యక్రమంలో బిజెపి నియోజక వర్గ ఇన్చార్జి బొట్టు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### గడ్డంవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

## పేరెంట్స్ కమిటీ సమావేశం...

**ఉదయగిరి అక్టోబర్ 18 సూర్య న్యూస్** ఉదయగిరి మండల పరిధిలోని గడ్డంవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ కమిటీ సమావేశము కమిటీ




అధ్యక్షులు పులుగాళ్ళు రత్నయ్య అధ్యక్షతన అలాగే గ్రామ పెద్దలు జి శ్రీనివాసులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏ మాలకొండయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క ప్రగతిని తల్లిదండ్రులకు తెలియ జేస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎపిఎఎఆర్-ఐడి కార్డు యొక్క ఆవశ్యకతను అది తయారు చేయుటకు కావలసినటువంటి ధృపత్రాలను గురించి అవగాహన కల్పించడమైనది.అదేవిధంగా నాడు నేడు పనుల పైన చర్చించడమైనది.ఈ సందర్భంగా, సి ఆర్.పి షేక్. హాజీరా బేగం పాఠశాల సిబ్బంది మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లేక భవన నిర్మాణ కార్మికుల ఇబ్బందులు

**గృహాలు పూర్తవ్వక ప్రజల ఇక్కట్లు**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 18 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా సిపిఐ తిరువూరు పట్టణ కమిటీ మరియు ఎఐటియుసి ఆధ్వర్యంలో తిరువూరు ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా తిరువూరు




మండలం పట్టణంలో ఇసుక కొరతతో ప్రజలు భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారుగా వేల మంది భవన నిర్మాణ కార్మికులకు సరైన ఉపాధి దొరకడంలేదు.18 రకాల అనుబంధ రంగాలకు చెందిన కార్మికులకు కూడా పనులు తగ్గాయి వారి కుటుంబం గడవడం కష్టతరంగా మారిందని ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరు వెంకటేశ్వరరావు అన్నారు ఇసుక ధరలు విపరీతంగా పెరగడంతో పని దొరకక రోజు పని కోసం కొమ్మాది లేబర్ అడ్డ వచ్చే కార్మికులు నిరూత్సాహంతో ఇళ్లకు తిరిగి వెళ్తున్నారు గత కొన్ని నెలలు నుంచి భవన నిర్మాణ కార్మికులకు పనులు ఉండడంలేదు దీంతో సామాన్యులు ఇల్లు కట్టుకోవడం నిలిపివేశారని దీంతో పని లేక నాన ఇబ్బందులు పడుతున్నామని భవన నిర్మాణ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సిపిఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా అన్నారు ఆన్‌లైన్ ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుందో ఎప్పుడు పూర్తవుతుందో తెలియక గృహ నిర్మాణ యజమానులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐటియుసి తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె మీరా కార్పెంటర్ అన్నారు. ఇసుక టన్ను రూ.1200 పడుతుందని ఆన్‌లైన్ చేయటం కోసం ఆన్‌లైన్ కంప్యూటర్ వద్ద పడిగాపులు పడుతున్నామని పది నిమిషాల్లో ఆన్‌లైన్ సైట్ క్లోజ్ అవుతుందని దీంతో ఇబ్బందులు తప్పటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక బుక్ చేసిన తర్వాత రిజెక్ట్ అవుతుందని, దీంతో తిరువూరు మండలంలో భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయని పనిలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్మికులు వాపోతున్నారు ఇసుకను ప్రజలకు ఉచితంగా అందించాలని ఎవరి ప్రమేయం ఉండకూడదని ఆదేశాలు ఇచ్చినప్పటికీ కింది స్థాయిలో అది జరగడం లేదని సిపిఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ అన్నారు.పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయటంలో ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వం సామాన్యుడి మీద నిత్యవసర సరుకుల భారాన్ని తగ్గించాలని కోరుతూ తిరువూరు రెవెన్యూ డివిజన్ అధికారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్కే సుభాని ఏఐటీయూసీ నాయకులు పాలకుర్తి సునీల్, ఎస్ కే యాకు బ్ బాణాల అశోక్ ఎస్కే మస్తాన్ బత్తుల వెంకటేష్ మల్లెల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం కృషి చేస్తా

**పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల**

**విజయవాడలో వైయస్ షర్మిలను కలిసిన డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి**

**తూర్పుగోదావరి జిల్లా నుండి పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీ లోకి చేరిక**

**రాజమహేంద్రవరం(సిటీ) అక్టోబర్ 18 సూర్య న్యూస్** విజయవాడలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి రాష్ట్ర పి.సి.సి అధ్యక్షురాలు





వైయస్ షర్మిని కలిసి తూర్పు గోదావరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాల గురించి వివరిం చారు.ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అందరూ అన్ని స్థాయిలలో విశేష కృషి చేయాలని పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మరియు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోత శారద ఆధ్వర్యంలో శుక్రవారం నాడు విజయవాడలో పిసిసి రాష్ట్ర కార్యాలయంలో షర్మిల గారిని కలిసి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలపై వివరించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా నుండి వెళ్లిన సువర్ణ, పెద్దిరెడ్డి పద్మావతి, సత్య తదితరులు షర్మిల గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి షర్మిల గారు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, డాక్టర్ వడియార్, జల నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ట్రోమా కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు

### ప్రస్తుత పర్యాటక సీజన్లో ప్రమాదాల నివారణకు చర్యలు...సయుక్త కలెక్టర్ డా. అభిషేక్

**పాడేరు అక్టోబర్ 18 సూర్య న్యూస్** జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారి పనులు చురుకుగా జరుగుతున్నందున జిల్లాకు ట్రోమా కేర్ సెంటర్ అవసరమని, అందుకు అనుగుణంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్ ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రహదారి భద్రతా సమావేశంలో జేసి మాట్లాడుతూ ప్రస్తుతం టూరిజం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఘాట్ రోడ్లలో రద్దీ పెరిగే అవకాశం ఉందని, వాహనదారులు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా వివిధ ప్రాంతాలనుండి వచ్చే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని, ఘాట్ రోడ్లు 20 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కి డిజైన్ చేసినందున అంతకు మించి లోడు ఉన్న వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక వారం పాటు అవగాహన కల్పించి హెల్మెట్ ధరించని వారికి పెనాలిటీ విధించాలని సూచించారు. జిల్లాలో ఘాట్ రోడ్లలో కొమ్మలు, పొదలు తొలగించాలని, అవసరమైన చోట్ల సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, జాతీయరహదారుల సంస్థ ఇంజినీరింగ్ అధికారులను



ఆదేశించారు. ప్రమాదాలు జరగని విధంగా (జీరో ఆక్సిడెంట్) డ్రైవ్ చేసిన డ్రైవర్లకు ప్రోత్సాహకం అందిస్తే వారు మరింత జాగ్రత్తగా ఉంటారని సూచించారు. గోల్డెన్ అవర్ పై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేసిచారు. జిజిహెచ్ లో పార్కింగ్ ను క్రమబద్ధీకరించి అంబులెన్సులు తిరగటానికి వీలు కల్పించాలన్నారు. . %ఆ=ాణ% లాగిన్ ప్రతి వైద్యశాలకు ఇవ్వాలని, తద్వారా రోడ్ ప్రమాదాలను నమోదు చేయడం ద్వారా ఏ ప్రాంతంలో ప్రమాదం జరిగింది, కారణాలు తెలుసుకుని వాటి నివారణకు చర్యలు తీసుకోవచ్చని సూచించారు. సలుగు, కోరవంగి రూట్లలో బస్సులు తిప్పటానికి చిన్న చక్రాల బస్సులు అవసరం ఉన్నందున వాటి సరఫరాకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణాదికారి లీలా ప్రసాద్, మోటార్ వాహనాల అధికారి రాజేష్, ఆర్ టి సి డిపో మేనేజర్ ఉమా మహేశ్వర రెడ్డి, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాషా, డిసిహెచ్ఎస్ డా. కృష్ణారావు, ఆర్ %ఙ% బి బాల సుందర బాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్, 104, 108 వాహనాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు ఎంపిక

**గోరంట్ల అక్టోబర్ 18 సూర్య న్యూస్** రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఆటల పోటీలకు గోరంట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత, క్రీడా ఉపాధ్యాయురాలు సూర్యనారాయణమ్మ తెలిపారు. అండర్ -14 బాల్ బ్యాట్మిటన్ ఆట పోటీలలో గత మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయికి, నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎనిమిదవ తరగతి విద్యార్థిని అతి సాధారణమైన కుటుంబం నుండి నేత కార్మికుడు సి. శ్రీనివాసులు, కవిత దంపతుల కుమార్తె పల్లవి, మరియు అదేవిధంగా అండర్ -17 బాల్ బ్యాడ్మింటన్ ఆట పోటీలకు 8వ తరగతి విద్యార్థిని నేత కార్మికుడైన నరసింహులు లక్ష్మీదేవి దంపతుల కుమార్తె కళ్యాణి ఎంపికయ్యారని తెలిపారు. నేత కార్మికుల పిల్లలు రాష్ట్రస్థాయి ఆట పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు పాఠశాల విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేశారు.

### కూనవరం గ్రామంలో భూ సమస్యల

## పరిష్కారం వేదిక గ్రామ సభ

**ప్రతీ గ్రామంలో రెవెన్యూ సదస్సులు ప్రజల వద్దకు రైతు ప్రభుత్వం**

**సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల బలరాం**

**తూర్పుగోదావరి అక్టోబర్ 18 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రెవెన్యు మంత్రి సత్య ప్రసాద్ ఆదేశాలుతో నేడు రాజానగరం



నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు ప్రారంభించిన రాజానగరం నియోజకవర్గంలో గౌరవ శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక పర్యవేక్షణలో సీతానగరం మండలం కూనవరం గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సమస్యల పరిష్కారం వేదిక (గ్రామ సభ) లో ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు, ప్రజలకు ఇది సువర్ణావకాశం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మీ భూ సమస్యలను గత ప్రభుత్వంలో జరిగిన భూదోపిడి గాని, 22ఏ అక్రమాలు, రికార్డులు తారుమారు గానీ, అడంగల్ లోపాలు గాని, ఏ వన్ రిజిస్టర్ లోపాలు గాని, ఈనం అండ్ జిరాయితీ భూములు అవకతవకలు, ఆన్లైన్ టాంపరింగ్ గాని, సరిహద్దు వివాదాలు లేక ఏ ఇతర భూ సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి గ్రామానికి తహాశీల్దార్ తో పాటు రెవెన్యు అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు

**విడవలూరు అక్టోబర్ 18 సూర్య న్యూస్** మండలంలోని వరిని పంచాయితీ పరిధిలోని వీరారెడ్డిపాలెం గిరిజన కాలనీకి చెందిన వాసులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి శుక్రవారం కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీకి సమీపాన ఉన్న కలుజు కాలువ పూడికతీత పనులను విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తీసినందుకు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.వర్షాల సమయంలో వరిని చెరువు కలుజు ద్వారా ఈ కాలువకు వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని ఆ సమయంలో కాలువలో పూడిక తీయని కారణంగా సమీపాన ఉన్న తమ గ్రామంలోకి కాలంలోని వరద నీరు ప్రవహించి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు.ఈ విషయాన్ని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఆమె తమ సొంత నిధులతో వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా భారీ యంత్రాలతో పూడికతీయుట పనులు చేసి తమకు మేలు చేసిందని తెలిపారు.

## పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం - పల్లె పండుగ

**దేవనకొండ(రూరల్) అక్టోబర్ 18 సూర్య న్యూస్** దేవనకొండ మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పల్లె పండుగ కార్యక్రమాన్ని టీడీపీ సీనియర్ నాయుకులు కప్పట్రాళ్ల మల్లికార్జున



గ్రామ సర్పంచ్ చెన్నమనాయుడు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు తమపై ఉంచుకున్న నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చినా ప్రతి హామీలను అమలు చెయ్యడం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగార్జున, సచివాలయ సిబ్బంది ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది నాయకులు చింతామను రవికుమార్ లాలప్ప, చింపిరన్న ఎర్రమల లింగన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### దేవదాయ శాఖ మంత్రికి వాడపల్లి వెంకటేశ్వరుని

## బ్రహ్మోత్సవాలు ఆహ్వానం

**ఆత్రేయపురం అక్టోబర్ 18 సూర్య న్యూస్** కోనసీమ తిరుమల వాడపల్లి ఏడు వారాల వెంకన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ



బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనున్నాయని ఆలయ డిప్యూటీ కమిషనర్ చక్రధర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ చక్రధర్ 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా దేవాదయ శాఖ మంత్రి రామ నారాయణరెడ్డిని మర్యాదపరంగా ఆయన సగృహమునందు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. 21 నుండి మొదలయ్యి 29 వరకు జరుగునని ఆయనకు వివరించారు. అనంతరం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేశారు.

## ఇంగళదహాల్ గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

### గ్రామసభలో పాల్గొని,అంగన్వాడి సెంటర్, చౌక ధరల దుకాణం, ప్రభుత్వ పాఠశాల, బీసీ హాస్టల్ ను, తనిఖీ గావించిన సబ్ కలెక్టర్







**హొళగుంద అక్టోబర్ 18 సూర్య న్యూస్**

మండలంలోని ఇంగల దహ గ్రామంలో పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ గావించారు. ఇందులో భాగంగా ముందుగా గ్రామ సచివాలయంలో గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతుల వద్ద నుండి వినతులను స్వీకరించారు. అనంతరం గ్రామంలో ఉన్న రేషన్ దుకాణాన్ని పరిశీలించి సరుకుల నాణ్యతలను పరిశీలించి వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చౌక ధరల దుకాణం నుండి సరుకులను సరఫరా చేయాలన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు పోషక విలువల గురించి తెలపాలని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి అక్కడ నాణ్యమైన విద్యా బోధన అందించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. పక్కనే ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని వార్డన్ శివుడు ఆధ్వర్యంలో హాస్టల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో అధికారుల పనితీరును ప్రజల నుండి వచ్చిన వినతులను తెలుసుకున్నారు. అలాగే అధికారులు ప్రజా సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కారం దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారు సతీష్ కుమార్ డిప్యూటీ తాసిల్దారు ముకుందరావు డిప్యూటీ సర్వేయర్ వేణు సూర్య, వీఆర్వో నాగరాజు, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### టపాసులు విక్రయించే వ్యాపారులు నిబంధనలు పాటించకుంటే

# కఠిన చర్యలు తప్పవు

**తాసిల్దార్ పుణ్యవతి సీఐ కరుణాకర్**

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 18 సూర్య న్యూస్** మండల పరిధిలో టపాసులు విక్రయించే వ్యాపారులు ప్రభుత్వా న్నిబంధనలు పాటించి టపాసులు విక్రయించాలని



నిబంధనలు పాటించకుంటే పాటిన చర్యలు తప్పవని సీఐ కరుణాకర్ తాసిల్దార్ పుణ్యవతి స్పష్టం చేశారు. శుక్రవారం టపాసుల విక్రయ వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి నిబంధనలు వివరించారు అధిక ధరలకు అమ్మకుండా ప్రజా రవాణాకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాల వద్ద ఫైర్ సేఫ్టీ నిబంధనలో భాగంగా నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకొని సురక్షితమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం షిరిడి సాయి కళ్యాణ మండపం వద్ద దుకాణాలు ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించారు.

## పల్లెల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ

**టీడీపీ సీనియర్ నాయుకులు కప్పట్రాళ్ల మల్లికార్జున**

**దేవనకొండ అక్టోబర్ 18 సూర్య న్యూస్** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పల్లె పండుగ కార్యక్రమాన్ని టీడీపీ సీనియర్



నాయుకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, గ్రామ సర్పంచ్ చెన్నమనాయుడు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు తమపై ఉంచుకున్న నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చినా ప్రతి హామీలను అమలు చెయ్యడం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి, నాగార్జున, సచివాలయ సిబ్బంది, ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది, నాయకులు చింతామను రవికుమార్, లాలప్ప, చింపిరన్న, ఎర్రమల, లింగన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కలిసిన ఎంపీ రవిచంద్ర

**వరంగల్ అక్టోబర్ 18 సూర్య న్యూస్** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో



భేటీ అయ్యారు. ఎంపీ రవిచంద్ర ఢిల్లీలో శుక్రవారం ఉదయం ప్రధాన్ నివాసానికి వెళ్లి సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) ఏర్పాటునకు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. అదేవిధంగా జిల్లాకొక నవోదయ పాఠశాలను నెలకొల్పడంలో భాగంగా తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన 23జిల్లాలలో స్కూల్స్ ప్రారంభించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేయగా, కేంద్ర మంత్రి ప్రధాన్ సానుకూలంగా స్పందించారు.

## సిసి రోడ్డు మరియు గోకుల షెడ్డు కు భూమిపూజ

**దేవనకొండ అక్టోబర్ 18సూర్య న్యూస్** పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని నెల్లిబండ గ్రామంలో సీ సీ రోడ్డుకు మరియు గోకుల షెడ్డుకు భూమిపూజ




చేయడం జరిగినది. గ్రామాల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి అని ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలం లోనే గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రహదారులు ,గోకుల షెడ్ల నిర్మాణం కు నిధులు మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని జీవనప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని, పల్లె లన్ని నిరంతరం పండుగ వాతావరణం లా వెలగాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇ.మల్లికార్జున గౌడ్ ,మరియు జనసేన నాయకులు ఏ.ఉచ్చీరప్ప పేర్కొనడం జరిగినది. ఈ కార్యక్రమం లో గోకుల షెడ్డు లబ్దిదారులు కే.రమణమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బండగట్టు సుంకన్న, జనసేన పార్టీ నాయకులు జి.జగదీశ్, వి.గోవింద్, కే.మల్లి కార్జునరెడ్డి ,బి. రంగస్వామి,వి.ధర్మతేజ ,జి. శ్రీనివాస యాదవ్ , ఏ. భీమేష్ , కే.రంగాచార్యులు ,జి.రాముడు ,మరియు ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ కల్పించండి

**పల్నాడు అక్టోబర్ 18సూర్య న్యూస్** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలని కలెక్టర్ పి.అరుణ్





బాబుకు ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఏపీయూడ బ్ల్యూజే అధ్యక్షులు భవన్ జర్నలిస్టుల అక్రిడేషన్,తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకి రాయితీ ఫీజు రాయితీ పై కలెక్టర్ సానుకూలంగా స్పందించడం సంతోషమని అన్నారు. అదేవిధంగా పల్నాడు జిల్లాలో జర్నలిస్టుల పలు సమస్యల పరిష్కారానికి ఏపీయూడబ్ల్యూజే ముందుంటుందని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు క్షేత్రస్థాయిలో సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్, పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షకార్యదర్శిలు భువన్, నాగరాజు గౌరవాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి వెంకటప్పయ్య , సైదా, బుచ్చిబాబు, కోటేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.


## గిరిజన ప్రాంత అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ....

# ముందుకు రావాలని ఎన్డీఏ నాయకులు పిలుపు

**లాడపుట్టు గ్రామంలో గోశాల శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ముఖ్య అతిథి**

**రంపచోడవరం అక్టోబర్ 18 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా పాడేరు నియోజకవర్గం, పాడేరు మండలం, ఇరాడాపల్లి పంచాయతీ, లాడపుట్టు గ్రామంలో గోశాల శంకుస్థాపన కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా. వంపూరు. గంగులయ్య టీడీపీ ఇంచార్జ్ శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారు. మరియు పాడేరు మండల జెడ్పీటీసీ, ఎంపీపీ మరియు జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీ కూటమి నాయకులు, అనేక మంది పాల్గోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాలే అభివృద్ధి ధ్యేయంగా మహాత్మ గాంధీ కళలు కన్న స్వరాజ్యం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి ప్రత్యేకంగా గిరిజన ప్రాంత ప్రజానీకం ద్వారా కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గడిచిన 5 సంవత్సరాలలో కాలంలో నిర్లక్ష్యానికి వివక్షకు గురైన, రాష్ట్రం యొక్క స్థితిని





గతిని మార్చడానికి ప్రయత్నం చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆలోచన విధానంతో మన గ్రామాల అభివృద్ధికి మనం అందరం ఉమ్మడిగా ప్రయత్నం చేసి,మరిచిపోయి నటువంటి అభివృద్ధి కార్యక్రమాన్ని పునరిద్దరిస్తు, గ్రామాల్లో వెలుగులు నింపడానికి కృషి చెయ్యాలనీ కోరడం జరిగింది. దేశ చరిత్రలోనే 13,326 పంచాయితీ లలో ఏక కాలాల్లో గ్రామ సభలు నిర్వహించి, 5సంవత్సరాలకు సరిపడే ప్రణాళికలు రూపొందించి తద్వారా నిధులు కేటాయించి, రాష్ట్ర అభివృద్ధి వేగాన్ని కొనసాగిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు అంతా మద్దతుగా ఉండి అభివృద్ధి పనులు ప్రజలకు చేరే విధానంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వుతూ నిస్వార్ధంగా నిజాయితీగా ఉండాలని ఇది మంచి ప్రభుత్వం అనే సందేశాన్ని ప్రజలకు ఇవ్వాలని గిరిజన ప్రాంత అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా సంకల్పంగా, ప్రతి కార్యక్రమం దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు టిడిపి, పార్టీ ముఖ్య నాయకులు, బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మితిమీరిన వేగంతో వెళ్ళకండి

## ప్రాణాల మీదకు తెచ్చుకోకండి

**దుత్తలూరు మండలం లో పలుచోట్ల డేంజర్ జోన్**

**బ్లాక్ స్పాట్ డ్రమ్స్ ఏర్పాటు చేసిన ఎస్.ఐ.ఆదిలక్ష్మి**

**దుత్తలూరు అక్టోబర్ 18 సూర్య న్యూస్** వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్లుతూ తమ ప్రాణాలమీదకు కొని తెచ్చుకోవద్దని స్థానిక ఎస్.ఐ ఆదిలక్ష్మి తెలిపారు. శుక్రవారం




ఆమె మండలాల్లోని పలుచోట్ల 565 జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే పలు సంఘటన స్థలాలలో ఆమె తన సిబ్బంది ప్రమాద హెచ్చరిక బార్కెట్లు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా నందిపాడు కూడలిలో, దుత్తలూరు మెయిన్ రోడ్ లో, తెడ్డుపాడు పిల్లా పేరు వాగు సమీపంలో అతివేగంగా వాహనాలను నడపడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి బార్కెట్లు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై పి ఆదిలక్ష్మి మాట్లాడుతూ, జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు మితిమీరిన వేగంతో వస్తూ వాళ్ల ప్రాణాలు మీదికి తెచ్చుకుంటున్నారు అని అన్నారు. అలాంటి ప్రమాదాలు జరగకుండా అక్కడక్కడ డేంజర్ బార్కెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. వాహనదారులు గమనించి తగు మాత్రపు స్పీడుతో వెళ్లి ప్రమాదాల బారిన పడకుండా తమ ప్రాణాలు కాపాడుకొని వాళ్ళ కుటుంబాలకు తోడుగా ఉండాలని తెలిపారు. ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

### అభివృద్ధిపై ఉప సర్పంచులు,

## వార్డు సభ్యులు దృష్టి సాదించాలి

**నందవరం అక్టోబర్ 18 సూర్య న్యూస్** గ్రామాల్లో అభివృద్ధిపై గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ అసిస్టెంట్ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నందవరం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఉప సర్పంచ్ లకు, వార్డు



సభ్యులకు శిక్షణ తరగతులను ప్రభుత్వ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు హాజరయ్యారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ. గ్రామంలో పారిశుద్ధం వీధిలైట్లు విద్యుత్ బిల్లులు తదితర అభివృద్ధి అంశాలపై ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు అవగాహన కలిగి ఉండి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి వార్డు సభ్యుడు గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ఈ శిక్షణా తరగతుల సదస్సును ఏర్పాటు చేసిందన్నారు. అలాగే గ్రామాల్లో అభివృద్ధికి వార్డు సభ్యులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు అప్పుడే గ్రామ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరు సమావేశంలో తెలిపిన అంశాలపై దృష్టి సాధించి వారి వారి గ్రామంలో వాటిని పరిష్కరించేందుకు ఎవరి వంతుగా వారు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోనందవరం ఉపసర్పంచ్ శివారెడ్డి గౌడ్, గ్రామాల ఉపసర్పంచులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### జీవాల రైతులకు పశు వ్యాదులపై

## అవగాహనా సదస్సు



**చాగల్లు అక్టోబర్ 18 సూర్య న్యూస్** వర్షం చలి కారణంగా నులిపురుగులు, పొట్ట జలగలు, బద్దె పురుగులు జీవాల జీర్ణవ్యవస్థను దెబ్బ తీస్తాయని పశు వేద్యాధికారి డా. యు ముఖేష్ అన్నారు. శుక్రవారం చాగల్లు శీవారులో ఉన్న మీనా నగరంలో నట్టల నివారణ మందులు పంపిణీ చేసారు. గొర్రెలు మరియు మేకలకు మందు వేయించుకోవాలని సూచించారు. జీవాల రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, సమీకృత మిశ్రమ దాణా పథకాల గురించి అవగాహన కల్పించారు కార్యక్రమంలో పశు వైద్యాధికారి, సహాయకులు పాల్గొన్నారు.

### ఎంపీడీఓ కలిసిన తెడ్డు పాడు గ్రామ సర్పంచ్

## బోయపాటి వెంకటరత్నం

**ఎంపీడీఓ ని సన్మానిస్తున్న టిడిపి నాయకులు**



**దుత్తలూరు అక్టోబర్ 18 సూర్య న్యూస్** దుత్తలూరు మండల నూతన ఎంపీడీవో గా నెల్లూరు నుండి దుత్తలూరు కి సాధారణ బదిలీ పై వచ్చిన ఎంపీడీవో మీసాల వెంకటేశ్వర్లు ని తెడ్డుపాడు గ్రామ సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామంలోని కొన్ని సమస్యలను ఎంపీడీవో కి వివరించగా ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు

### నూతన ఆర్.జె రెడ్డి చైనీస్ అండ్ బిర్యాని పాయింట్

## ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 18 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్డులో ప్రకాష్ నగర్ మెయిన్ రోడ్డునందు ఆర్.జె రెడ్డి చైనీస్ అండ్ బిర్యాని పాయింట్ నూతన



హోటల్ ను మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ నాగలక్ష్మి, 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాతూరి ప్రసాద్, పాతూరి శ్రీనివాసరావు, పాతూరి శరత్ కుమార్,8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్,కేతవత్ మంగు నాయక్,గోవర్ధనా చారి,సాంబ నాయక్,బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాకపోవడం చాలా శోచనీయం..!

**వెంటనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలి...వెలుగొండ రిజర్వాయర్ సాధన సమితి డిమాండ్..!**

**వెలుగొండ సాధన సమితి నాయకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం**

**ఉదయగిరి అక్టోబర్ 18 సూర్య న్యూస్** పట్టణ కేంద్రమైన ఉదయగిరి లోని డాక్టర్ శ్యామ్ ప్రసాద్ గెస్ట్ హౌస్ నందు వెలుగొండ ప్రాజెక్టు పై శుక్రవారం వెలుగొండ సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్ టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1984 సంవత్సరము ప్రారంభించిన వెలుగొండ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాకపోవడం చాలా శోచనీయమని వెంటనే వెలుగొండ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్లో నిధులు విడుదల చేయాలని ప్రాజెక్టు మొత్తం పూర్తి కేవలం వెయ్యి కోట్లు విడుదల చేస్తే ప్రాజెక్టు పూర్తి దాదాపు నాలుగు లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు 15.25 లక్షల ఎకరాలకు లక్షల ప్రజలకు సాగునీరు భూగర్భ జలాల పెంపు వీటి ద్వారా పశువులకు నీరు మేత ఇవన్నీ కూడా ప్రకృతి ఇచ్చినటువంటి వరాలన్నీ మెట్ట ప్రాంతాలైనటువంటి ఉదయగిరి కనిగిరి మార్కాపురం ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలంటే వెలుగొండ రిజర్వాయర్ నీళ్లు పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ కు తద్వారా, గండిపాలెం ప్రాజెక్టుకు వస్తే ఉదయగిరి ప్రాంతం సస్యశ్యామలమవుతుందని ఇక్కడే ప్రజలకు పనులు దొరికి వలసలు ఆగుతాయని ఫ్లోరైడ్ నీరు తాగి కిడ్నీ జబ్బులు రకరకాలైన వ్యాధులతో అల్లాడి ప్రజలు ప్రజలకు స్వాంతన చేకూర్చుందని కిడ్నీ జబ్బులను తగ్గుతాయని వెలుగొండ రిజర్వాయర్ సాధన సమితి తరఫున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల రంగ నిపుణులు నారాయణరెడ్డి, వెలుగొండ సాధన సమితి నాయకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శి కాకు వెంకటయ్య, ఉదయ గిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు డాక్టర్ వేణు గోపాల్, షేక్ దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏపీలో ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపునకు షెడ్యూల్ విడుదల

**విజయవాడ :** ఏపీలోని ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపునకు ఇంటర్మీడియట్ విద్యా మండలి షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 21 నుంచి వచ్చే నెల 11 వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొంది. అలాగే రూ.1,000 ఆలస్య రుసుముతో నవంబర్ 20లోగా కట్టొచ్చని తెలిపింది. ఈ గడువు తర్వాత ఇక అవకాశం ఉండదని స్పష్టం చేసింది. అలాగే ఇంటర్ ఎగ్జామ్స్ ప్రైవేట్ గా రాసేవారు రూ.1,500తో వచ్చే నెల 30లోగా, రూ.500 పెనాల్టీతో నవంబర్ 30లోగా ఫీజు చెల్లించవచ్చు.

### రాయలసీమలో మహిళలకు ప్రత్యేక ఇంజనీరింగ్ కళాశాల

## విద్యా మంత్రి లోకేష్ కు మంత్రి సత్యకుమార్ యాదవ్ వినతి

**అమరావతి :** ఆధునిక విజ్ఞాన, ఆర్థిక వ్యవస్థలో మహిళా సాధికారికతపై గట్టి సందేశం పంపే విధంగా రాయలసీమలో మహిళలకు ప్రత్యేకంగా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలని రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ నారా లోకేష్ కు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సమైక్య, విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు వారి కోసం అంతర్జాతీయంగా ఎదురైన అనేక సాంకేతిక అవకాశాలను అందిపుచ్చుకుని అద్భుతాలు సాధించిందని ఆయన మంత్రి లోకేష్ కు రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం మనం కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) యుగంలో పయనిస్తున్న తరుణంలో జనాభాలో సగం వున్న మహిళలకు స్థిరమైన అభివృద్ధి అవకాశాలు కల్పించే అంశంపై ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి స్ఫూర్తితో దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. ముఖ్యంగా రాయలసీమ సామాజిక ఆర్థిక పరిస్థితులను, విభిన్నమైన పాలనను అందించాలన్న ఎన్డీయే కూటమి సంకల్పాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇదేనని ఆయన లేఖలో స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ధర్మవరంలో ప్రత్యేకంగా మహిళల కోసం ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని అనంతపురం జెఎన్టియు ప్రతిపాదించిందని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్)ను ఆయన తన లేఖతో జత చేశారు. ఈ డిపిఆర్ ను పరిశీలించి అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రి శ్రీ నారా లోకేష్ ను లేఖలో కోరారు.

## ఏపీలో అక్టోబర్ 22 నుంచి 'ఆధార్' ప్రత్యేక క్యాంపులు

**విజయవాడ :** ఏపీలో ఆధార్ ప్రత్యేక కాంపులపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు ఇచ్చింది. గ్రామ వాలంటీర్, వార్డువాలంటీర్ అండ్ గ్రామసచివాలయం వార్డుసచివాలయం డిపార్ట్మెంట్ వారు ఈ క్యాంపులను నిర్వహించాలని ఆదేశించింది.సచివాలయాలు,కాలేజీలు, స్కూల్స్, అంగన్వాడీ సెంటర్ తదితర వాటిల్లో అక్టోబర్ 22 నుంచి అక్టోబర్ 25 వరకు నాలుగు రోజుల పాటు ఆధార్ సేవా ప్రత్యేక క్యాంప్ లును నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరైజేషన్

## పనులు వేగవంతంగా చేయాలి

**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరైజేషన్ పనులు వేగవంతంగా చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రాథమిక వ్యవసాయ



సహకార సంఘాల కంప్యూటరైజేషన్ ప్రక్రియపై జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్ లు, కోపరేటివ్ అధికారులు, అనంత జిల్లా రుణ సహకార బ్యాంకు అధికారులు మరియు సూపర్వైజర్స్, వ్యవసాయ పరపతి సంఘాల సెక్రటరీలతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పిఎసిఎస్ ల కంప్యూటరైజేషన్ ప్రక్రియను నవంబర్ 1వ తేదీ నాటికి 100 శాతం పూర్తి చేసేలా అధికారులు పని చేయాలన్నారు. జిల్లాలో కంప్యూటరైజేషన్ లో వెనుకబడి ఉన్న ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీలు కంప్యూటరైజేషన్ ను వేగవంతంగా చేపట్టేలా చూడాలని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యానికి తావివ్వరాదన్నారు. సహకార సంఘాల్లోని సభ్యులందరూ వారి ఆధార్ కార్డును, కేవైసీని సీఈఓకి ఇచ్చి సహకరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఓ అరుణ కుమారి, డిఎల్సిఓ ప్రభాకర్ రెడ్డి, డిసిసిబి సిఈఓ సురేఖా రాణి, తదితరులు పాల్గొన్నారు.

### గిల్డ్ అఫ్ సర్వీసెస్ గర్ల్స్ హాస్టల్ ను సందర్శించిన

## జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జి. శివ ప్రసాద్ యాదవ్

**అనంతపురం :** హైకోర్టు వారి ఉత్తర్వులు మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి జి. శివప్రసాద్ యాదవ్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, అనంతపురంలోని గిల్డ్ ఆఫ్ సర్వీస్ గర్ల్స్ హాస్టల్ బిసి ఎస్సీ బీసీ హాస్టల్ లను శుక్రవారం సందర్శించి హాస్టల్ లో ఉన్న మౌలిక సదుపాయాలు వంటగది బాత్రూమ్స్



వసతులు సరిగ్గా ఉన్నాయా లేదా అని పరిశీలించారు.సంక్షేమాలు అన్ని అందుతున్నాయా లేదా అని వార్డెన్లను అడిగి తెలుసుకోవడమైనది మరియు పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు



ఎదురైన ఒక అర్జీ రూపంలో చేసి తక్షణమే సహాయక చర్యలు తీసుకుందామని తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ బీసీ మరియు ఎస్సీ వార్డెన్లు పాల్గొన్నారు

### నవంబర్ 12,13 తేదీల్లో ఆదోనిలో జరిగే....

## ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక**

**దేవనకొండ అక్టోబర్ 18సూర్య న్యూస్** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కర్నూలు జిల్లా 30 వ మహాసభలు నవంబర్ 12,13 తేదీల్లో ఆదోని పట్టణంలో జరిగే,విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి, జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏం.నరసరావులు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ మండల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించాయని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానం పేరుతో విద్యా కాషాయకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కు తెరలేపుతుందని ఆరోపించారు. పాఠ్య పుస్తకాల్లో శాస్త్రీయ భావజాలాన్ని తొలగించి, అశాస్త్రీయ భావజాలాన్ని చేర్చి,విద్యార్థుల మెదళ్ళను మరింత అజ్ఞానం లోకి నెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానాన్ని ఆఘమేఘాల మీద అమలు చేసి,పాఠశాలల విలీన ప్రక్రియను చేపట్టిందని అన్నారు.జీవో నం.117 ను తీసుకొచ్చి, జిల్లాలో అనేక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 3,4,5 తరగతులు ఉన్నత పాఠశాలలో విలీనం చేసి, 1,2 తరగతులు సమీపంలో ఉన్న అంగన్ వాడి కేంద్రంలో విలీనం చేయడం







ద్వారా అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం, వర్షాకాలంలో వాగులు వంకలు ఉప్పొంగి పొర్లినప్పుడు విద్యార్థులకు ప్రమాదం పొంచిందని అన్నారు. ఉన్నత పాఠశాలలో దూర ప్రాంతంలో ఉండడం ద్వారా వ్యయప్రాయాసాలతో ఆ ప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఉపాధ్యాయులు లేక పరీక్ష సమయంలో సబ్జెక్టులపై అవగాహన లేక, విద్యార్థులు సతమతమవుతున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లాలో నిత్యం కరువు, కాటకాలు విలయతాండవం చేస్తున్న పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్న సందర్భంగా ప్రభుత్వం వసతిగృహాల్లో విద్యార్థులను వదిలి వెళ్ళేందుకు వెళ్తే, సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. జిల్లాలో ఉండే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, కావున ఈ మహాసభలకు విద్యార్థులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్, మండల నాయకులు సురేంద్ర, రవితేజ, ఉమేష్, కళ్యాణ్, రామ్ చరణ్, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మండల నూతన కమిటీ ఎన్నిక:-** అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మధు, కార్యదర్శిగా భాస్కర్,ఉపాధ్యక్షులుగా రవి, మల్లి,చరణ్య,ఉమేష్,సహాయ కార్యదర్శులుగా రాజు,కళ్యాణ్,రవితేజ లతో పాటు మరో 12 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**మహానంది అక్టోబర్ 18సూర్య న్యూస్** మహానంది సమీపంలోని తెలుగు గంగ ప్రధాన కాలువలో గత రెండు రోజుల క్రితం గల్లంతైన మహానంది ఈశ్వర్ నగర్ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థి గౌతమ్ సిద్ధార్థ మృతదేహం లభ్యమైనట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. రుద్రవరం సమీపంలోని తెలుగు కాల్వలో గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

### 125 అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి

**నిషేధ చట్ట ఉల్లంఘన బోర్డులను ప్రదర్శించండి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల అక్టోబర్ 18 సూర్య న్యూస్** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధ చట్టంలోని నిబంధనలను అతిక్రమించిన నిర్వాహకులను, సంబంధిత డాక్టర్లపై చర్యలు



తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధ చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 125 అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి, నిషేధ చట్టం నిబంధనలను అందరికీ కనపడేలా అర్థమయ్యే రీతిలో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయలు జరిమానా, డాక్టర్లు అతిక్రమిస్తే సంబంధిత డాక్టర్ల లైసెన్స్ రద్దు తదితర అంశాలను కూడా బోర్డులలో ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని అన్ని సెంటర్లలో 15 రోజులలో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేసి సంబంధిత ఏర్పాటు ఫోటోలను తనకు సమర్పించాలన్నారు. జిల్లాలో 145 ప్రైవేట్ ఆస్పత్రులు, 82 ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయని, ఇప్పటివరకు ఎన్ని అబార్షన్లు జరిగాయి, కారణాలు ఏంటి సంబంధిత వివరాలన్నీ తనకు సమర్పించాలని సూచించారు. జిల్లాలో పురుష స్త్రీ సెక్స్ రేషియో తక్కువగా ఉందని ఇందుకు సంబంధించి విశ్లేషణాత్మక నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సెక్స్ రేషియో గురించి మండలాల వారీగా సంవత్సరపు డేటాను తీసుకొని పరిస్థితులను నివేదికల్లో పొందుపరచాలన్నారు. ఇప్పటివరకు పోలీస్ సహకారం తీసుకొని ఎన్ని కేసులు నమోదు చేశారు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ ప్రశ్నించారు.

### జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీనీ కల్పించాలని

## జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుట్కర్ ను కోరిన ఎన్ఎఆర్ఎ

**శ్రీకాకుళం అక్టోబర్ 18సూర్య న్యూస్** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం స్వచ్ఛందంగా ప్రజాసేవ చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీనీ వెనుకబడిన జిల్లా ఆయిన శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా అమలు జరిగేలా చూడాలని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు



ఆదేశాల మేరకు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డోలా శంకరరావు ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుట్కర్ కి వినతి పత్రం అందజేసారు.వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీనీ కల్పించడానికి ఆర్డర్ జారీ చేస్తానని ఈ సంధ్బంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ జర్నలిస్ట్ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డోలా శంకర్రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే రిపోర్టర్లతో పాటు స్ట్రింగర్లుగా, కాంట్రిబ్యూటర్లుగా పనిచేస్తున్న వారికి ఒకటి, రెండు సంస్థల లో నామమాత్రపు గౌరవ వేతనం వస్తుంది. చాలా సంస్థలలో అది కూడా అందని పరిస్థితి నెలకొంది. జీతభత్యాలు లేకుండా సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులు పిల్లల పాఠశాలల ఫీజులు చెల్లించే స్థితిలో లేరు. జర్నలిస్టుల దుర్భర పరిస్థితులు పూర్తిగా తెలిసిన మీరు జర్నలిస్టుల పిల్లలకు రాయితీతో కూడిన విద్య అమలయ్యేలా పెద్ద మనసుతో ఆర్డర్ ను జారీ చేయాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ని కోరినట్లు తెలియజేశారు.శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డోలా శంకర్రావు, శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పి గిరీశ్వర్, ఎన్ఏఆర్ఏ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ రాధ నందూరి, ట్రెజరర్ బి శ్రీరామ్ కుమార్, ఉపాధ్యక్షులు వి రాము, టౌన్ అధ్యక్షులు పి వెంకటేష్, బొడ్డేపల్లి రాజేష్, భరత్ ఉన్నారు.

## పుట్టపర్తి నూతన డీస్పీ ని కలసిన ఎన్.డి.ఏ. నాయకులు

**పుట్టపర్తి :** పుట్టపర్తి నూతనంగా డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీ విజయ్ కుమార్ ను ఎన్. డి. ఏ. కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛమిచ్చి దుశాల్వాతో



సత్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, బిజెపి రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ గౌడ్ బిజెపి మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ బిజెపి జిల్లా కోశాధికారి సురేంద్రబాబు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే జనవాణి లక్ష్యం

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి...పార్టీ నేతలతో కలసి జనసేన కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన బాలాజి**

**చిలకలూరిపేట అక్టోబర్ 18సూర్య న్యూస్ :** బాధితులకు బాసటగా, వారి సమస్యలు తీర్చే వేదికగా జనవాణి కార్యక్రమం కొనసాగుతోందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శుక్రవారం జనసేన కేంద్రపార్టీ కార్యాలయంలోజనసేన పార్టీ కార్యదర్శి, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్.పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావుతో కలసి బాలాజి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే జనవాణి లక్ష్యమని, ప్రజలకు, ప్రభుత్వానానికి మధ్య వారధిలా జనవాణి నిలుస్తుందన్నారు. గతంలో జనసేన పార్టీ తరపున జనవాణి కార్యక్రమం నిర్వహించిన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారానికి అడుగులు వేశారని, బాధితులకు భరోసా కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారంలో జనసేన పార్టీ నాయకులను భాగస్వాముల్ని చేశారని వెల్లడించారు.

**బాధితులకు స్వాంతన:-** జగన్ ప్రభుత్వం కష్టాల్లో ఉన్నవారి



సమస్యలు తీర్చకపోగా.. వారిపై కేసులు పెట్టి వేధించిందని బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు.. న్యాయం చేయాలని బాధితులు కోర్టులుకు వెళ్తే కేసు ఉపసంహరించుకోవాలని బెదిరించారని మండిపడ్డారు.గతంలో ప్రభుత్వాలు ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టేవని, ముఖ్యమంత్రులు ప్రజల బాధలు విని అర్జీలు తీసుకొనేవారని వివరించారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో అర్జీలు ఇచ్చే అవకాశం సామాన్యుడికి లేకుండా పోయిందన్నారు. ప్రజలకి అత్యంత చెరువుగా జనసేన పార్టీ జనవాణి కార్యక్రమం కొనసాగుతోందని, బాధితులకు ఈ కార్యక్రమం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు బాగుపడాలంటే రాజకీయ జవాబుదారీతనం కావాలని జనసేన పార్టీ అధినేత పవన్ ఆశిస్తుంటారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా కొనసాగుతున్న జనవాణి కార్యక్రమం ప్రతి భాధిత వ్యక్తి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామన్నారు.